మా కలం.. మీ గళం..

RNI : APTEL/ 2017/74310

# మన గళం

దిన పత్రిక

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడిటర్ : నంద కిషోర్ సంపుటి : 08 సంచిక : 71 శనివారం 16 - 08 - 2025 పేజీలు: 8 వెల: 4

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



3లో..



## వర్షంలో తడిసిపోతూ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన రాహుల్ గాంధీ

మన గళం, న్యూఢిల్లీ : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ, అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే పార్టీ కార్యాలయంలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సమయంలో రాహుల్ గాంధీ వర్షంలో తడిసి ముద్దవుతూ కనిపించారు. భారీ వర్షంలో గొడుగు లేకుండా నిలబడి కనిపించారు. ఈ ప్రత్యేక సందర్భంగా రాహుల్ దేశానికి శుభాకాంక్షలు తెలిపారు. లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ స్వాతంత్ర్య సమర యోధులను గుర్తు చేసుకుంటూ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లో పోస్ట్ చేశారు. ఆ పోస్ట్‌లో, "స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశవాసులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు. గొప్ప

## ఎర్రకోటపై జాతీయ జెండాను ఎగురవేసిన ప్రధాని మోదీ



మన గళం, న్యూఢిల్లీ : భారతదేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా న్యఢిల్లీలోని ఎర్రకోటపై ప్రధాని మోదీ జాతీయ జెండాను ఎగురవేశారు. అంతకుముందు త్రివిధ దళాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. రాజ్‌ఘాట్ వద్ద, అమరుల స్థూపం వద్ద నివాళులు అర్పించారు. నయా భారత్ ఇతివృత్తంతో ఈ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నారు. ఎర్రకోట నుంచి జాతినుద్దేశించి మోదీ ప్రసంగిస్తున్నారు. ఎర్రకోటపై ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన రెండు ఎంఐ 17 హెలికాప్టర్లు పూల వర్షం కురిపించాయి. ఈ సందర్భంగా ఆపరేషన్ సిందూర్ బ్యానర్‌ను ప్రదర్శించారు. కాగా, ఎర్రకోటపై 12వ సారి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన ప్రధాని మోదీ అనంతరం జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. 2014లో తొలిసారిగా ఎర్రకోట నుంచి ప్రసంగం చేశారు. అప్పుడు 65 నిమిషాలపాటు మాట్లాడారు. దివంగత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ 17 సార్లు ఎర్రకోటపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఇందిరాగాంధీ 16 సార్లు జాతీయ జెండా

2 లో..



## వరద ఉద్ధృతికి 65కు చేరిన మృతుల సంఖ్య

మన గళం డెస్క్ : జమ్మూకశ్మీర్‌లోని కిష్త్వర్‌లో బీభత్సం సృష్టించిన వర్షం భారీగా ప్రాణ, ఆస్తి నష్టాన్ని మిగిల్చింది. వరద ఉద్ధృతికి వందలాది మంది కొట్టుకుపోగా పలు ఇండ్లు నేలమట్టం అయ్యాయి. సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్న ఆ రాష్ట్ర మంత్రి జావేద్ దార్ మృతుల సంఖ్య 60 దాటిందని వెల్లడించారు.

రెండు రోజుల క్రితం మచైల్ మాతా యాత్ర మార్గంలో సంభవించిన 'ఫ్లాష్ ఫ్లడ్స్' కారణంగా శుక్రవారం 65 మంది మరణించారని తెలిపారు. అయితే..

2 లో..

## జగన్ కు, చంద్రబాబుకు మధ్య పెద్ద తేడా లేదు



- గతంలో కుప్పంలో వైసీపీ చేసిందే ఇప్పుడు పులివెందులలో టీడీపీ చేసింది

మన గళం, విజయవాడ : వైసీపీ అధినేత జగన్ కు, సీఎం చంద్రబాబుకు మధ్య పెద్ద తేడా ఏమీ లేదని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విమర్శించారు. గతంలో కుప్పంలో జగన్ చేసిన దాన్నే, ఇప్పుడు పులివెందులలో చంద్రబాబు చేశారని ఆమె ఆరోపించారు. ఇద్దరు నేతలు కలిసి రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆమె ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ, "గతంలో కుప్పంలో ప్రజాస్వామ్యాన్ని జగన్ కాలరాస్తే, ఇప్పుడు పులివెందులలో చంద్రబాబు అదే పని చేస్తున్నారు. ఎన్నికల విషయంలో ఇద్దరూ తాలిబన్ల వలే వ్యవహరిస్తున్నారు" అని ఘాటుగా వ్యాఖ్యానించారు. ఇద్దరు నేతలు కేవలం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మెప్పు పొందడం

2 లో..

# ఉచిత బస్సు ప్రయాణానికి శ్రీకారం

- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం ప్రారంభం
- 'స్త్రీ శక్తి' పథకానికి శ్రీకారం చుట్టిన కూటమి ప్రభుత్వం
- ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్
- ఉండవల్లి నుంచి విజయవాడ బస్టాండ్ వరకు సాగిన ప్రయాణం
- దారి పొడవునా సీఎంకు మంగళహారతులతో మహిళల ఘన స్వాగతం









మన గళం, విజయవాడ : ఏపీలో మహిళలకు ఉచిత బస్సు పథకం అమల్లోకి వచ్చింది. సీఎం చంద్రబాబు ఈ పథకాన్ని విజయవాడలో లాంచనంగా ప్రారంభించారు. ఆపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్, బీజేపీ నేత మాధవ్ బస్సులో మహిళలతో కలిసి ప్రయాణించారు. కాగా 2.62 కోట్ల మంది మహిళలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందనున్నారు. ట్రాన్స్‌జెండర్స్‌కు సైతం బస్సు ప్రయాణం ఉచితం. ఆంధ్రప్రదేశ్‌లో మహిళల కోసం ఉచిత ప్రయాణ పథకం అమలు స్పష్టంగా కనిపించేలా ఆర్టీసీ అధికారులు చర్యలు ప్రారంభించారు. పథకం వర్తించే బస్సులను సులభంగా గుర్తించేందుకు వాటిపై ప్రత్యేక స్టిక్కర్లు అంటిస్తున్నారు. దీంతో మహిళా ప్రయాణికులు గందరగోళానికి లోనవకుండా చూసుకుంటున్నారు. పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు బస్సులు ఆకుపచ్చరంగులో ఉండటంతో ఈజీగానే గుర్తుపట్టవచ్చు. అయితే ఎక్స్‌ప్రెస్, నాన్‌స్టాప్, ఇంటర్‌స్టేట్ ఎక్స్‌ప్రెస్ బస్సులు ఒకేలా ఉండటం వల్ల మహిళలు కన్‌ఫ్యూజ్ అయ్యే చాన్స్ ఉంది. ఇందులో కేవలం ఎక్స్‌ప్రెస్ బస్సులకే ఉచిత ప్రయాణ సౌకర్యం ఉంది. నాన్‌స్టాప్, ఇంటర్‌స్టేట్ బస్సుల్లో మాత్రం సాధారణ టిక్కెట్ తీసుకోవాలి. ఈ గందరగోళం లేకుండా చేసేందుకు.. స్త్రీశక్తి పథకం వర్తించే బస్సులపై ఇప్పటికే కొన్ని చోట్ల ప్రత్యేక గుర్తింపు స్టిక్కర్లు అంటించారు.

స్త్రీశక్తి పథకం కింద ఐదు రకాల బస్సుల్లో మహిళలకు ఉచిత (జీరో ఫేర్) టిక్కెట్లు ఇస్తారు. అయితే.. ఇప్పటికే విద్యార్థినులు స్టూడెంట్ పాస్‌లు, మహిళా ఉద్యోగులు నెలవారీ లేదా సీజనల్ పాస్‌లు పొందిన వారు తమ పాస్ గడువు ఉన్నంతకాలం

2 లో..



## మీరు గెలిస్తే ఒక న్యాయం.. ఓడితే మరో న్యాయమా?

- రాష్ట్ర అభివృద్ధికి, పెట్టుబడులు రావాలంటే శాంతి భద్రతలు బలంగా ఉండాలి
- ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

మన గళం, అమరావతి : గత పాలకుల సమయాన్ని డార్క్ సమయంగా చెప్పవచ్చని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. 2019 నుంచి 2024 వరకు బ్రిటీష్ పాలన మాదిరిగా సాగిందని విమర్శించారు. స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో పాలన కొనసాగిస్తున్నామని తెలిపారు. కాకినాడలో నిర్వహించిన 79వ స్వాతంత్ర్య దినోత్సవంలో తన సతీమణితో కలిసి పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. రాష్ట్ర అభివృద్ధికి, పెట్టుబడులు రావాలంటే శాంతి భద్రతలు బలంగా ఉండాలని పవన్ కల్యాణ్ అన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణ, సుస్థిర పాలన కూటమి ప్రభుత్వ బాధ్యత అని తెలిపారు. గత ప్రభుత్వం చీకటి రోజులను స్వతంత్ర సమరయోధుల స్ఫూర్తితో ఎదుర్కొన్నామని తెలిపారు. దేశంలో అంతర్గత సుస్థిరత

2 లో..



## ఈసీ గుడ్డిగా వ్యవహరించింది

మన గళం, అమరావతి : పులివెందుల చరిత్రలో వైసీపీ ఎన్నడూ ఓడిపోలేదని ఆ పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. జడ్పీటీసీ ఉప ఎన్నికలపై న్యాయ పోరాటం కొనసాగుతుందని చెప్పారు. జగన్ విలువలు కలిగిన వ్యక్తి అని అన్నారు. జడ్పీటీసీ ఉప ఎన్నికలో అన్ని వ్యవస్థలను కూటమి నేతలు నిర్వీర్యం చేశారని... అయినా జగన్ సంయమనంతో వ్యవహరించారని చెప్పారు. ఈసీ గుడ్డిగా వ్యవహరించిందని... సీసీ ఫుటేజ్, వెబ్ కాస్టింగ్ ఇవ్వమంటే ఇవ్వడలేదని విమర్శించారు. తాడేపల్లిలోని వైసీపీ కార్యక్రమంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మాట్లాడుతూ ఆయన ఈ

2 లో..

## విజయవాడలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా జాతీయ పతాకావిష్కరణ
- పోలీసు బలగాల నుంచి గౌరవ వందనం స్వీకరించిన సీఎం
- ఆకట్టుకున్న ప్రభుత్వ శకటాల ప్రదర్శన, పోలీసుల పరేడ్
- భారీగా హాజరైన విద్యార్థులు, నగర ప్రజలు
- పాల్గొన్న సీఎస్, డీజీపీ, ఇతర ఉన్నతాధికారులు



మన గళం, విజయవాడ : భారత 79వ స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు విజయవాడలో అట్టహాసంగా జరిగాయి. నగరంలోని మున్సిపల్ స్టేడియంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మువ్వన్నెల జెండాకు వందనం చేసి, పోలీసుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో

2 లో..

## వరద ఉద్ధృతికి 65కు చేరిన మృతుల సంఖ్య

శిధిలాల కింద మరికొంతమంది మృతదేహాలు లభ్యమయ్యే అవకాశం ఉందని ఎన్డీఆర్ఎఫ్ దళాలు భావిస్తున్నాయి. గల్లంతైన వారి ఆచూకీ గురువారం రాత్రి నుంచి సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఇప్పటివరకూ తీవ్రగాయాలతో బాధపడుతున్న167 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించాయి ఈ బృందాలు.

'క్లౌడ్ బరస్ట్' కారణంగా ఊహించని ఉప్పెనను ఎదుర్కొంటున్న జమ్ము కశ్మీర్‌కు కేంద్ర ప్రభుత్వం అన్నివిధాలా సాయం చేస్తుందని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, గవర్నర్ మనోజ్ సిన్హా తో మాట్లాడిన మోడీ పరిస్థితిని ఆరా తీశారు. సీఎం అబ్దుల్లా మాట్లాడుతూ.. తాను వరద తీవ్రతకు దెబ్బతిన్న కిష్త్వర్‌లోని చొసిటి ప్రాంతానికి వెళ్లి.. అక్కడ సహాయ చర్యలను పరిశీలిస్తానని వెల్లడించారు. భారీగా నష్టపోయిన అక్కడి ప్రజలకు అవసరమైన ఏర్పాట్లను వేగవంతం చేసేలా చూస్తానని ఒమర్ అబ్దుల్లా తెలిపారు.

## ఎర్రకోటపై జాతీయ జెండాను ఎగురవేసిన ప్రధాని మోదీ



ఎగురవేశారు. ఇక చారిత్రక ఎర్రకోట నుంచి అత్యధిక సమయం ప్రసంగించిన ప్రధానిగా మోదీ రికార్డు సృష్టించారు. 2024లో 98 నిమిషాలపాటు మాట్లాడారు. 1947లో నాటి ప్రధాని నెహ్రూ 72 నిమిషాలపాటు ప్రసంగించారు. 2015లో నెహ్రూ పేరుతో ఉన్న రికార్డును మోదీ అధిగమించారు. ఎర్రకోట నుంచి అతితక్కువ సమయం ప్రధాని ప్రసంగం 14 నిమిషాలే కావడం, అదీ నెహ్రూ, ఇందిరా పేరిట ఉండటం గమనార్హం.

## వర్షంలో తడిసిపోతూ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన రాహుల్ గాంధీ

స్వాతంత్ర్య సమరయోధుల త్యాగం ద్వారా సాధించిన ఈ స్వేచ్ఛ, భారతదేశాన్ని నిర్మించడానికి ఒక ప్రతిజ్ఞ ఇక్కడ న్యాయం సత్యం, సమానత్వంపై ఆధారపడి ఉంటుంది. ప్రతి హృదయంలో గౌరవం, సోదరభావం ఉంటుంది. ఈ విలువైన వారసత్వం గర్వం, గౌరవాన్ని కాపాడుకోవడం మనందరి కర్తవ్యం. జై హింద్, జై భారత్.. అంటూ రాసుకొచ్చారు.

ప్రియాంక గాంధీ కూడా దేశానికి శుభాకాంక్షలు తెలిపారు. ఆమె ఇన్‌స్టాగ్రామ్ ద్వారా," దేశవాసులందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. మన లక్షలాది మంది వీరులు లెక్కలేనన్ని త్యాగాలు చేయడం ద్వారా మనకు స్వేచ్ఛను అందించారు. వారు ప్రజాస్వామ్యం, న్యాయం, సమానత్వం, పరస్పర ఐక్యత అనే జాతీయ సంకల్పాన్ని మనకు అందజేశారు. ఒక వ్యక్తి %-% ఒక ఓటు అనే సూత్రం ద్వారా మనకు సంపన్నమైన ప్రజాస్వామ్యాన్ని అందించారు. మన స్వేచ్ఛ, రాజ్యాంగం.. దాని సూత్రాలను రక్షించాలనే మా సంకల్పం దృఢమైనది. జై హింద్! జై భారత్! " అంటూ పేర్కొన్నారు.

## మీరు గెలిస్తే ఒక న్యాయం.. ఓడితే మరో న్యాయమా?

దెబ్బతీసేవారిపై ఓ కన్నసి ఉంచాలని పిలుపునిచ్చారు. విదేశీ శక్తుల ఎజెండాను మోస్తున్న వారిపట్ల అప్రమత్తత అవసరమని పేర్కొన్నారు. అంతర్గత శత్రువులను ఓ కంట కనిపెట్టాలని సూచించారు. ప్రతిపక్ష నాయకులు ఓడిపోతే ఓటు చోరీ అంటున్నారని పవన్ కల్యాణ్ మండిపడ్డారు. గెలిచినప్పుడు ఒక న్యాయం.. ఓడినప్పుడు మరో న్యాయమా అని ప్రశ్నించారు. వైసీపీ పాలనలో గొంతెత్తితో దాడులు జరిగేవని ఆరోపించారు. అవినీతికి అలవాటుపడిన వాళ్లు ఏమైనా చేస్తారని తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజలంతా స్వేచ్ఛగా ఉన్నారని చెప్పారు. పోర్టు ప్రాంతం, తీర ప్రాంతాల్లో గస్తీని బలంగా ఉంచుతామని పేర్కొన్నారు. కాకినాడలో డీజిల్ అక్రమ రవాణా జరుగుతుందని పవన్ కల్యాణ్ తెలిపారు. బియ్యం, డీజిల్ అని వదిలేస్తే తీర ప్రాంతం నుంచి మారణాయుధాలు, బాంబులు తీసుకొస్తారని హెచ్చరించారు. అందుకే తీర ప్రాంతాల్లో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## ఈసీ గుడ్డిగా వ్యవహరించింది



వ్యాఖ్యలు చేశారు. తాము కూడా ఢీ అంటే ఢీ అని తలపడి ఉంటే ఎన్నికల ఫలితం మరో విధంగా ఉండేదని... కానీ, ప్రజల ప్రాణాలకు ప్రమాదం రాకూడదని తాము భావించామని చెప్పారు. పోలింగ్ బూత్ లలో వైసీపీ ఏజెంట్లు లేకుండానే పోలింగ్ నిర్వహించారని మండిపడ్డారు. 15 పోలింగ్ బూత్ లకు 2 వేల మంది పోలీసులను పెట్టారని విమర్శించారు. ఇంటింటికీ వెళ్లి చూస్తే ఎంతమంది ఓటు వేశారో, ఎంత మంది వేలికి సిరా చుక్క ఉందో తెలుస్తుందని చెప్పారు. మన ప్రజాస్వామ్యాన్ని మనం రక్షించుకుందామని పిలుపునిచ్చారు.

## మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి శ్రీకారం





ఈ టిక్కెట్లు పొందలేరు. పాస్ గడువు పూర్తయ్యాక మాత్రమే జీరో ఫేర్ టిక్కెట్లు జారీ చేస్తారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం కూటమి ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడి నుంచి ఎక్కడికైనా మహిళలు, ట్రాన్స్‌జెండర్లు ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేందుకు అనుమతి ఉంది. పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఈ సౌకర్యం అందుబాటులో ఉంటుంది. ఉచిత ప్రయాణానికి ఆధార్, ఓటరు, రేషన్ కార్డులు ఇలా ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డు చూపిస్తే సరిపోతుంది.

## జగన్ కు, చంద్రబాబుకు మధ్య పెద్ద తేడా లేదు

కోసమే పనిచేస్తున్నారని ఆమె విమర్శించారు. దేశంలో ఓట్ల చోరీతో మోదీ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తుంటే, రాష్ట్రంలోని ఈ ఇద్దరు నేతలు కనీసం నోరు మెదపడం లేదని షర్మిల విమర్శించారు. "ఎందుకంటే బీజేపీతో ఒకరిది బహిరంగ పొత్తు అయితే, మరొకరిది అక్రమ పొత్తు. ఇందులో భాగంగానే రాష్ట్ర ఎంపీలు మొత్తం బీజేపీకి ఊడిగం చేస్తున్నారు" అని ఆమె ఆరోపించారు. రాష్ట్రంలో, దేశంలో ప్రజాస్వామ్య విలువలు నిలబడాలంటే కాంగ్రెస్ పార్టీ బలపడాల్సిన అవసరం ఉందని ఆమె స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే ప్రజాస్వామ్యం బతుకుతుందని షర్మిల స్పష్టం చేశారు.

## విజయవాడలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

స్టేడియం అంతా పర్యటించిన ముఖ్యమంత్రి, పరేడ్‌లో పాల్గొన్న సాయుధ బలగాల కవాతును పరిశీలించారు. ఈ క్రమంలో ప్రజలకు, విద్యార్థులకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. ఈ వేడుకల్లో భాగంగా నిర్వహించిన వివిధ ప్రభుత్వ శాఖల శకటాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పోలీసు బెటాలియన్లు, ఎన్‌సీసీ విద్యార్థులు చేసిన కవాతు ఆకట్టుకుంది. స్వాతంత్ర్య వేడుకలను వీక్షించేందుకు నగర పౌరులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో స్టేడియానికి తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అర్ధాంగి నారా భువనేశ్వరి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా సహా పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## విశాఖ ఐటీకి పూర్వకళ యువత చెంతకొస్తున్న ఉపాధి అవకాశాలు

- ఐటీ హిల్స్‌పై కంపెనీలు
- రాయితీలతో ఆహ్వానిస్తున్న 'కూటమి' ప్రభుత్వం
- దిగ్గజ సంస్థలతో ఇప్పటికే ఒప్పందం



మన గళం, అమరావతి : వైఎస్సార్సీపీ పాలనలో ఐటీ కంపెనీలకు ఇవ్వాల్సిన సబ్సిడీలు, ప్రోత్సాహకాలకు ఎగనామం పెట్టారు. ఫలితంగా కొన్ని కంపెనీలు విశాఖపట్నంను విడిచి వెళ్లిపోయాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొత్త ఐటీ పాలసీ విధానాన్ని తీసుకువచ్చింది. భారీగా సబ్సిడీలను ప్రకటించి సాగర తీరానికి ఐటీ కంపెనీలకు ఆహ్వానం పలికింది. కొన్ని దిగ్గజ కంపెనీలు ముందుకు వచ్చి విశాఖలో కార్యకలాపాలు సాగించడానికి ఒప్పందాలు చేసుకున్నాయి. మరికొన్ని కంపెనీలు వరుసలో ఉన్నాయి. అందుకు అవసరమైన భూ కేటాయింపులు చేస్తూ ఇటీవలనే మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది. భూ కేటాయింపులు జరిగిన కంపెనీలు 12 నెలల్లోపు తమ కార్యకలాపాలను కొనసాగించడంతో పాటు, నిర్దేశించిన లక్ష్యం ప్రకారం యువతకు ఉపాధి కల్పించేలా అడుగులు పడుతున్నాయి. కంపెనీ భూములు ఎక్కడంటే: విశాఖపట్నంలో టీసీఎస్ క్యాంపస్ విస్తరణ కోసం ఐటీహిల్స్-3 వద్ద 22 ఎకరాల భూమిని కేటాయించారు. ఏఐ డేటా సెంటర్, క్లౌడ్ డేటా సెంటర్ ఏర్పాటు కోసం గూగుల్‌తో ఒప్పందం కుదుర్చుతుంది. తొలుత మధురవాడలో భూమిని అందించాలని నిర్ణయించారు.

అదే విధంగా తర్లువాడలో గుర్తించిన మరో 200 ఎకరాల్లో 80 ఎకరాల మేర భూ కేటాయింపులు అధికారులు చేయనున్నారు. మధురవాడలో 22.19 ఎకరాలను కాగ్నిజెంట్ టెక్నాలజీ సొల్యూషన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌కు భూ కేటాయింపులు చేశారు.

ఉర్సా క్లస్టర్ ప్రైవేట్ లిమిటెడ్ ఐటీ ఆఫీస్ స్పేస్‌తో పాటు డేటా సెంటర్ ఏర్పాటుకు, కాపులుప్పాడ వద్ద 56.5 ఎకరాలు, మరోవైపు ఐటీ హిల్-3లో 3.5 ఎకరాలు స్థలాన్ని కేటాయించారు. ఐటీ హిల్స్‌లో ఫీనమ్ పీపుల్ సంస్థకు 4.45 ఎకరాలు కేటాయించారు. హిల్ నంబర్ 3లో 2.5 ఎకరాలు, అదే విధంగా హిల్ నంబర్ 4లో 7.79 ఎకరాలు ఏఎన్ఎస్ఆర్ గ్లోబల్ కార్పొరేషన్‌కు ఇచ్చారు. ఐటీ హిల్-3పై 3.6 ఎకరాలు, సిఫీ ఇన్ఫినిట్ స్పేసెస్ లిమిటెడ్‌కు పరదేశిపాలెంలో 50 ఎకరాలు భూమిని కేటాయించారు. మధురవాడలోని ఐటీ హిల్స్, నగరంలోని కలిపి వివిధ స్థాయిల ఐటీ కంపెనీలు 150 వరకు ఉన్నాయి. వీటిలో డబ్ల్యూఎన్ఎస్ (5వేల మంది), పాత్ర (3వేలు), టెక్‌మహీంద్ర (1500), కాండియంట్ (వెయ్యి), ఇన్ఫోసిస్ (వెయ్యి), ఫ్లూయింట్‌గ్రిడ్, మిరాకల్, ఏసీఎన్, మొదలైన కంపెనీలు ఉన్నాయి. ఈ కంపెనీలు అన్నింటిలో సుమారు 30వేల మంది ఉపాధి పొందుతున్నారు. గత ప్రభుత్వం ఇన్నోవేషన్ వ్యాలీ స్టార్టప్ బిల్డింగ్ బోసిపోయేలా చేసింది. ప్రస్తుతం కొన్ని స్టార్టప్ కంపెనీలతో ఈ భవనం తిరిగి పూర్వ వైభవాన్ని సంతరించుకుంటోంది.

## ప్రకాశం జిల్లాలో పెద్దపులి సంచారం భయాందోళనలో గ్రామస్థులు

**- ఇటీవల దొనకొండ అడవిలో కెమెరాకు చిక్కిన పెద్దపులి - గత మూడు సంవత్సరాల్లో దాదాపు 31 పశువులపై పెద్దపులులు దాడులు**

మన గళం, అమరావతి : ప్రకాశం జిల్లాలో పెద్దపులి సంచారం కలకలం రేపుతోంది. అడవిపై ఆధారపడే పశుపోషకులను పెద్దపులుల భయం వెంటాడుతోంది. అటవీ సరిహద్దు గ్రామాల్లోని పాడి రైతులకు కంటి మీద కునుకు లేకుండా పోతోంది. ఇటీవల తాజాగా యాచవరం సమీపంలోని అడవిలో గురువారం పెద్దపులి దాడిలో గేదె మృతి చెందింది. కాకర్ల సమీపంలోని మొట్టిగొందిలో మరో గేదెపై పులి దాడి చేసింది. గత మూడు సంవత్సరాల్లో దాదాపు 31 పశువులపై పెద్దపులులు దాడులు చేశాయి. అటవీ ప్రాంత సమీపంలో సంచరిస్తుండడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. నాగార్జున సాగర్ శ్రీశైలం టైగర్ రిజర్వు ప్రాంతంలోని పెద్దపులులు ఇతర ప్రాంతాల్లోని పులులుతో పోల్చితే సౌమ్యంగా ఉంటాయి. జనారణ్యంలోకి అవి తరుచుగా వస్తున్నా ప్రజలపై ఎలాంటి దాడులు చేసిన సంఘటనలు లేకపోవడం గమనార్హం. అటవీ సరిహద్దు గ్రామాల్లో పశువులపై దాడులు: నల్లమల అటవీ ప్రాంతంలో దాదాపు 85 పెద్దపులులు ఉన్నాయి. మార్కాపురం, గిద్దలూరు అటవీశాఖ పరిధిలోని గ్రామాల్లో 2023 నుంచి 2025లో ఇప్పటి వరకు పెద్దసంఖ్యలో పశువులు పెద్దపులుల దాడిలో మృత్యువాత పడ్డాయి. వెలగలపాయ, బొల్లుపల్లి సెక్షన్ల పరిధిలో ప్రతి సంవత్సరం పశువులపై దాడులు జరుగుతున్నాయి. గత రెండు సంవత్సరాలుగా నాగులవరం సెక్షన్ పరిధిలోని మాగుటూరు, పాలనరవ ప్రాంతం పెద్దపులులకు ఆవాసంగా మారింది. ఎలాంటి ముప్పు కలిగించవద్దు: మాగుటూరు, లక్ష్మీపురం, కాకర్ల, మార్కాపురం మండలం గొట్టిపడియ, పెద్దారవీడు మండలం గుండంచర్ల అటవీ సరిహద్దు గ్రామాలలో ఇటీవల పశువులపై దాడులు పెరిగాయి. గత సంవత్సరం మృత్యువాత పడిన పశువులకు సుమారు రూ. 8 లక్షలకు పైగా పరిహారం అందజేశారు. అటవీ ప్రాంతాల్లోనే కాదు కొన్నిసార్లు జనావాసాల్లోకి పెద్ద పులులు వస్తూ భయాందోళనలకు గురి చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో జనావాసాల్లోకి వస్తున్న మృగాలకు ఎలాంటి ముప్పు కలిగించవద్దని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ డీఆర్వో ప్రసాద్‌రెడ్డి సూచించారు.

**- పులులు కనిపిస్తే ఏం చేయాలి :**

అడవిలో ఎక్కడైనా జింక లేదా పశువులు చనిపోయి కనిపిస్తే, అక్కడ సమీపంలో పులి ఉందని సంకేతం.

అలాగే పక్షులు, నెమళ్ల అరుపులు వినిపిస్తే ఆ పరిసర ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలి.

పెద్ద పులి లేదా చిరుతపులి దగ్గరకు వచ్చినప్పుడు నెమళ్లు తమ అరుపులతో హెచ్చరికలు చేస్తాయి.

## మాజీ సైనికుల కొరకు లీగల్ సర్వీసెస్ క్లినిక్




మనగళం, కర్నూలు సిటీ: రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థల ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. కబర్ధి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి శుక్రవారం సి క్యాంపు నందు గల జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీస్ నందు మాజీ సైనికుల కొరకు నల్సా వీర్ పరివార్ సహాయత యోజన 2025 లో భాగంగా లీగల్ సర్వీసెస్ క్లినిక్ ను ప్రారంభించారు. జిల్లా జడ్జి మాట్లాడుతూ ఈ క్లినిక్ నందు న్యాయ వాది మరియు ప్యారా లీగల్ వాలంటీర్ లు ఉంటారని, వీరు మాజీ సైనికుల కు చట్టభద్ధ మైన సమస్య లు ఉంటే వాటికీ ఉచితంగా న్యాయాన్ని అందించి వారి సమస్య లను పరిష్కరిస్తారని తెలిపారు. లీలా వెంకట శేషాద్రి మాట్లడుతూ మాజీ సైనికులు అందరు ఉచిత న్యాయ సహాయానికి అర్హులని తెలిపారు. ఈ సదస్సు లో కర్నూలు జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ ఎస్. ఆర్. రత్న రూత్, న్యాయవాది హేమలత రెడ్డి, ప్యారా లీగల్ వాలంటీర్ మధు సుధన్,మాజీ సైనిక ఉద్యోగులు పాల్గొన్నారు.

## నగరపాలక సంస్థ కార్యాలయంలో... ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు...


మనగళం, కర్నూలు కార్పొరేషన్ : నగరపాలక సంస్థ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నగర మేయర్ బి.వై. రామయ్య, కమిషనర్ పి.విశ్వనాథ్‌తో కలిసి జాతీయ జెండాను ఎగురవేశారు. పిల్లలు జాతీయ గీతాలు, ప్రసంగాలు చేసి వేడుకకు విశేష ఆకర్షణగా నిలిచారు. ఆయా విభాగాల్లో ప్రతిభ కనబరిచిన అధికారులకు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, ఆర్ఓలు జునైద్, ఇశ్రాయేల్, అకౌంట్స్ ఆఫీసర్ చుండి, ఎంఈ మనోహర్ రెడ్డి, టిపిఆర్ఓ శ్రీనివాసులు, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, కార్పొరేటర్లు లక్ష్మీకాంత్ రెడ్డి, క్రిష్ణకాంత్, అర్షియా ఫర్హీన్, నిలోఫర్, షాజహాన్, సూపరింటెండెంట్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## మెడికల్ కాలేజీలో.... ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు...

మనగళం, కర్నూలు సిటీ : కర్నూలు మెడికల్ కాలేజీలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ కర్నూలు మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కె చిట్టి నరసమ్మ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తు చేశారు. కార్యక్రమంలో జనరల్ హాస్పటల్ సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, రీజినల్ ఐ హాస్పిటల్ సూపరిండెంట్ డా.పృథ్వీ వెంకటేశ్వర్లు, స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ డా. ప్రకాష్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ హరి చరణ్, డాక్టర్ సాయి సుధీర్, డాక్టర్ రేణుకా దేవి, డా. సింధియా శుభప్రద, డిప్యూటీ సూపరిండెంట్ డాక్టర్ శ్రీరాములు, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం, వివిధ విభాగాల అధిపతులు అసిస్టెంట్ ప్రొఫెసర్లు పీజీ యూజీ విద్యార్థులు, ఆఫీస్ ఇబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డీఐజీ క్యాంపు కార్యాలయంలో.... స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



మనగళం, కర్నూలు క్రైం : కర్నూలు రేంజ్ డీఐజీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ జాతీయ పతాక ఆవిష్కరణ చేసి, జెండా వందనం చేశారు. తదనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. పోలీసు సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మిఠాయిలు అందచేశారు. కార్యక్రమంలో డీఐజీ మేనేజర్ రత్న ప్రకాష్, డీఐజీ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## పత్తికొండ కొత్త బస్టాండ్ నందు ఉచిత బస్సును ప్రారంభించిన పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్

ఉచిత బస్సు వల్ల 2. 60 కోట్ల మంది మహిళలకు లబ్ధి : పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్ గారు ఆడబిడ్డలకు మహర్దస వచ్చేవరకు మీకు అండగా ఉంటాం.. స్వాతంత్ర దినోత్సవం రోజు స్త్రీ శక్తి పథకానికి శ్రీకారం చుట్టాం. మహిళలకు మేలు చేస్తున్నామన్న తృప్తి కలుగుతుంది.. రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ప్రయాణించే అవకాశం. సూపర్ సిక్స్.. సూపర్ హిట్ అయింది.. రాష్ట్ర పునర్నిర్మాణం దిశగా వేగంగా అడుగులు :పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్ గారు



## ఎందరో ప్రాణ త్యాగాల ఫలితమే దేశానికి స్వాతంత్రం



మనగళం, కర్నూలు సిటీ : ఎందరో ప్రాణ త్యాగాల ఫలితమే దేశానికి స్వాతంత్రం వచ్చిందని కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు అన్నారు. కర్నూలు రూరల్ మండలంలోని పంచలింగాల గ్రామంలో సచివాలయం తో పాటు పలు ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించిన 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఆయన జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అందరికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ. స్వాతంత్రం కోసం పోరాడి ప్రాణాలర్పించిన స్వాతంత్ర సమరయోధులకు నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పంచలింగాల గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడంతో పాటు పాఠశాలలను అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమాల్లో టీడీపీ నాయకుడు కృష్ణ యాదవ్, సర్పంచ్ మాధవి, ఉప సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, సచివాలయం సిబ్బంది, పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర సమరయోధుల కుటుంబ సభ్యులకు సన్మానం





మనగళం, కర్నూలు సిటీ : స్వాతంత్ర సమరయోధల త్యాగాలను ప్రతిఒక్కరూ తలుచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్, వాణిజ్య శాఖ మంత్రి టి.జి.భరత్ పేర్కొన్నారు. జిల్లా పోలీస్ పెరేడ్ మైదానంలో 79వ భారత స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జెండా వందనం అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల వారసులను మంత్రి ఘనంగా సన్మానించారు. స్వాతంత్ర్య సమరయోధుల వారసులు తొమ్మిది మందికి మంత్రి టీజీతోపాటు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడకలు





మనగళం, కర్నూలు సిటీ : జిల్లా కేంద్రం కర్నూలుతోపాటు మండల,నియోజకవర్గ కేంద్రాలు, గ్రామాల్లోనూ శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘంగా జరిగాయి. ప్రభుత్వ,ప్రైవేట్ స్కూళ్లు, కళాశాలు, కార్యాలయాల్లో జెండా పండుగా ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాన్ని ఆవిష్కరించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

హెచ్ఆర్సీ ప్రాంగణంలో : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ కార్యాలయ ప్రాంగణంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని సెక్షన్ ఆఫీసర్ జి. సునీత ఆవిష్కరణ గావించారు. రిటైర్డ్ ఎంప్లాయీస్ ఆధ్వర్యంలో : కల్లూరు అర్బన్ 27వ వార్డ్, అబ్బాస్ నగర్, రవీంద్ర స్కూల్ పార్క్ లో ప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయిస్ వారి ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘంగా జరిగాయి. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.

## ఉత్తమ సేవ పురస్కారాన్ని అందుకున్న యోగా మాస్టర్స్

మనగళం, కర్నూలు సిటీ : 79 వ భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఉత్తమ యోగా సేవా పురస్కారాన్ని ప్రముఖ యోగ మాస్టర్ అవినాష్ మంత్రి టీజీ భరత్ చేతుల మీదుగా అందుకున్నారు. అవినాష్ సేవలను గుర్తించి ఉత్తమ యోగ సేవా పురస్కారాన్ని అందజేశారు.అవినాష్ తో పాటు శ్రీనివాసులు,విజయ్ కుమార్ యోగా మాస్టర్లకు కూడా పురస్కారాలు దక్కాయి.

## బీఎస్ఎన్ఎల్ భవన్ లో.... ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

మనగళం, కర్నూలు సిటీ :79 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక బిఎస్ఎన్ఎల్ భవన్ కార్యాలయంలో కర్నూలు బిజినెస్ ఏరియా ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ జి రమేష్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. కార్యక్రమంలో బిఎస్ఎన్ఎల్ డీజీఎం రాజేశ్వరరావు, ఏజీఎంలు, ఇతర అధికారులు పాల్గొన్నారు

## వీరుల త్యాగఫలమే... దేశానికి స్వాతంత్ర్యం




మనగళం, కర్నూలు సిటీ : ఎందరో వీరుల త్యాగఫలమే మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని మాజీ ఎమ్మెల్సీ మాజీ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎం సుధాకర్ బాబు పేర్కొన్నారు. శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు స్థానికి డీసీసీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. నాయకులతో కలిసి సుధాకర్ బాబు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన స్వతత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తు చేశారు. కార్యక్రమంలో ఐఎన్ టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ ఖాద్రి పాషా, కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్ సీ బజారన్న, ఐఎన్ టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, మైనారిటీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ డివి సాంబశివుడు, ఐఎన్ టీయూసీ సిటీ అధ్యక్షులు రేపల్లె ప్రతాప్, ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు లాజరస్, డాక్టర్ సెల్ మాజీ అధ్యక్షులు డాక్టర్ అమరేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ ఎం శివానంద్, ఎస్సీ సెల్ డబ్ల్యూ సత్య రాజు తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల త్యాగాలను స్మరించుకోవాలి

మనగళం, కర్నూలు సిటీ: ఎస్వీ కాంప్లెక్స్ లోని వైసీపీ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్ రెడ్డి, ఎస్వీ విజయ మనోహరి, మేయర్ బీవై రామయ్య, జిల్లా ఉపాధ్యకుడు అహ్మద్ అలీ ఖాన్ నాయకులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. మహనీయులైన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతిఒక్కరూ స్మరించుకోవాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

మనగళం, ఓర్వకల్ : ఓర్వకల్ మండలం, లొద్దిపల్లె గ్రామ నివాసి చవ్వల రాజశేఖర్ గత కొద్ది నెలల క్రితం గుండె పోటు రావడంతొ ప్రైవేట్ ఆసుపత్రిలొ చికిత్స తీసుకోవడం జరిగింది. ఈ మేరకు మంజూరైన రూ. 3 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును కర్నూలు టీడీపీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు పాలకుర్తి తిక్కా రెడ్డి బాధితుడికి అందజేశారు.

## జిల్లా సమగ్రాభివృద్ధికి సమష్టిగా కృషి చేద్దాం

మనగళం, కర్నూలు : జిల్లా ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియ చేస్తూ జిల్లా సమగ్రాభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దాం అని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పిలుపునిచ్చారు. శుక్రవారం79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో, క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భరతమాత స్వేచ్ఛ కోసం ఎందరో మహానుభావులు త్యాగాలు చేశారని, వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ, జిల్లా అభివృద్ధికి పునరంకితం అవుదామని కలెక్టర్ పిలుపునిచ్చారు. కార్యక్రమాల్లో డీఆర్వో వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పిడి చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, డి ఆర్ డి ఏ పిడి రమణారెడ్డి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు, సిబ్బంది పాల్గొన్నారు.



– జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

# స్త్రీ శక్తి ఉచిత బస్సు ని ప్రారంభించిన ఎమ్మెల్యే కోట్ల






మన గళండోన్ : డిపోలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని గౌరవనీయ డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి గారు ప్రారంభించారు. సూపర్ సిక్స్ పథకంలో భాగంగా డోన్ బస్టాండ్‌లో జరిగిన స్త్రీశక్తి పథకం ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన ఆయన, జెండా ఊపి మహిళలకు ఉచిత టికెట్ అందించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల మహిళలు, బాలికలు, ఉద్యోగినులు, విద్యార్థినులు, వ్యాపార వేత్తలు ఇలా అందరికీ ఈ పథకం ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత బస్సు ప్రయాణం వల్ల మహిళల భద్రత పెరుగుతుందని, ఆర్థిక భారం తగ్గుతుందని, అలాగే ప్రయాణ సౌకర్యం మెరుగవుతుందని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మహిళలు ఈ యోజన ద్వారా లబ్ధి పొందుతున్నారని తెలిపారు. పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ఇది గొప్ప సహాయంగా నిలుస్తుందని ఎమ్మెల్యే గారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, కూటమి నాయకులు కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# నాగార్జున విద్యానిలయంలో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

మన గళం కోడుమూరు: కోడుమూరు పట్టణంలోని నాగార్జున విద్యానిలయంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ ఎద్దుల మహేశ్వర రెడ్డి, దాల్మియా సిమెంట్ బ్రాండింగ్ అధికారి మహేశ్వర రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించాలని ప్లాస్టిక్ బ్యాగులు వాడే బదులు జ్యూట్ బ్యాగులు వాడుతూ పర్వరణాన్ని పరిరక్షించాలని విద్యార్థులకు ఈ సందర్భంగా తెలియజేశారు అనంతరం ప్రముఖ సిమెంట్ కంపెనీ దాల్మియా సిమెంట్ వారు విద్యార్థినీ విద్యార్థులకు, అధ్యాపకులు, జ్యూట్ బ్యాగులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమము అనంతరము విద్యార్థుకు అందరూ కలిసి ర్యాలీ నిర్వహించారు ఈ ర్యాలీలో ప్లాస్టిక్ వల్ల వచ్చే ఇబ్బందులు ప్లక్ బోర్డ్ ద్వారా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ , అమర్నాథ్ రెడ్డి , డార్జన్, కోడుమూరు సర్పంచ్ భాగ్య రత్న కోడుమూరు జడ్పిటిసి రఘునాథ్ రెడ్డి కోడుమూరు టిడిపి సీనియర్ నాయకులు హేమాద్రి రెడ్డి సి.బి లత మధుసూదన్ రెడ్డి కేఈ రాంబాబు ఎమ్మార్పీఎస్ ఆంధ్రయ్య సిపిఐ రాజు పాల్గొన్నారు



# బీజేపీ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

మనగళం, కోడుమూరు : కోడుమూరు రూరల్ మండల బీజేపీ కార్యాలయం నందు 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కోడుమూరు అసెంబ్లీ ఇన్ చార్జ్ వేల్పుల గోపాల్ నాయకులతో కలిసి జెండా వందనం చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బెస్త ఈరన్న, నాయకులు గంగాధర్, తిరుమలేసు, శివ, రాఘవ ఆచారి, రాము తదితర నాయకులు పాల్గొన్నారు.



# కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

మనగళం, కర్నూలు సిటీ : కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఆసుపత్రిలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జాతీయ జెండాను ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు ఎగురవేశారు. వైద్య సిబ్బంది, ఇతర సిబ్బంది ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు. డాక్టర్లు, వైద్య సిబ్బందికి ప్రశంస పత్రాలతో సత్కరించారు. కార్యక్రమానికి ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్, డా. శ్రీరాములు, ఇన్ చార్జ్ సీఎస్ఆర్ఎంఓ డా.వెంకటరమణ, డిప్యూటీ సీఎస్ఆర్ఎంఓ, డా.పద్మజ, అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం, అసోసియేట్ ప్రొఫెసర్, డా.శివబాల, అసిస్టెంట్ ప్రొఫెసర్, డా.కిరణ్ కుమార్ మరియు ఆసుపత్రి ఏడి, మల్లేశ్వరమ్మ, నర్సింగ్ సూపరింటెండెంట్, సావిత్రిబాయి తదితరులు పాల్గొన్నారు.



# ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు






మనగళం, కర్నూలు సిటీ : 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో జిల్లాలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, బి క్యాంప్, కర్నూలు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం పాఠశాల, దిన్నెదేవరపాడు, కెజిబివి, కృష్ణగిరి, సిస్టర్ స్టానిస్లస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు చూపరులను ఆకట్టుకునే విధంగా దేశ భక్తి గీతాలు, జానపద గేయాలకు ప్రదర్శనలు నిర్వహించారు. ప్రదర్శన నిర్వహించిన విద్యార్థిని, విద్యార్థులకు మంత్రి టీజీ వెంకటేష్, కలెక్టర్ రంజిత్ బాషా, ఎస్పీ విక్రాంత్ పాటిల్ చేతులమీదుగా ప్రోత్సాహక బహుమతులను లను అందజేశారు.

# దైవభక్తితో పాటు దేశభక్తినీ అలవర్చుకోవాలి





మనగళం, ఆదోని : బాల్యం నుండే దైవభక్తితో పాటు దేశభక్తిని కూడా అలవర్చుకోవాలని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ వెంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదోని మండలం, సలకలకొండ గ్రామంలోని శివాలయం నందు గత నాలుగు రోజులు నుండి జరుగుతున్న ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం ముక్కోటి దేవతా స్వరూపమైన గోపూజా మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీమద్రామాయణం ద్వారా స్వర్గం కంటే జన్మభూమి గొప్పదన్న శ్రీరామచంద్రుడి యొక్క హితబోధను ఎప్పటికీ గుర్తుంచుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రతాప్ రెడ్డి, ఆదినారాయణ, కృష్ణ చైతన్య రెడ్డి, చిన్న నర్సిరెడ్డి, నల్లన, పూజారి వెంకటరాముడు, నల్లారెడ్డి, రామకృష్ణారెడ్డి, ఖాసీం, గోవిందు, ఉరుకుంద, హనుమంత రెడ్డి, ఈరన్న, చిన్న ఆంజనేయులుతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి



మన గళం కోడుమూరు: ఉచిత బస్సు పథకాన్ని ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి చేతుల మీదుగా కోడుమూరు మండల కేంద్రంలో శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోడుమూరు నియోజకవర్గం ప్రజలకు 79 స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సూపర్ సిక్స్ పథకంలో భాగంగా పాల్గొని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఉచిత బస్సు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకంలో భాగంగా ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభించడం జరిగిందని కోడుమూరు నియోజకవర్గం మహిళలు ఈ ఉచిత బస్సు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రాష్ట్రంలో మహిళలు ఆర్థికంగా, సామాజికంగా బలపరచడానికి ఈ పథకాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సర్వ శక్తులు వడ్డీ రాష్ట్రాన్ని అభివృద్ధి పతంలో తీసుకెళ్తున్నారని అన్నారు. బస్సులలో మహిళల భద్రత దృశ్య సీసీ కెమెరాలు ఏర్పాటు చేసామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సందీప్ కుమార్ మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకంలో భాగంగా స్తి శక్తి పథకం క్రింద ఉచిత బస్సు పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజయవాడలో ప్రారంభించారని, ఈ పథకానికి సంవత్సరానికి ?2000 కోట్లు ఖర్చు అవుతుందని ఈ మొత్తాన్ని ఏపీఎస్ఆర్టీసీకి అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో నాగరాజు, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బస్సు కండక్టర్ అవతారమెత్తిన ఎంపీ నాగరాజు

- ఆలూరు లో మహిళలకు బస్సు ఉచిత ప్రయాణం స్త్రీ శక్తిని ప్రారంభించిన ఎంపీ
- జీరో టికెట్లను మహిళలకు అందజేసిన ఎంపీ





మనగళం, కర్నూలు సిటీ : కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు బస్సు కండక్టర్ అవతారమెత్తారు... ఆలూరు లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం స్త్రీ శక్తిని ప్రారంభించిన ఆయన, మెడలో టికెట్ మిషన్ ను వేసుకొని స్వయంగా జీరో టికెట్లను కొట్టి మహిళలకు అందించారు. అనంతరం మహిళల తో కలిసి బస్సులో ప్రయాణించారు. ఈ సందర్బంగా ఎంపీ నాగరాజు మాట్లాడుతూ గత వైసీపీ ఐదేళ్ళ పాలన అంధకారంలో నడిచిందని, సంక్షేమ పథకాలకు తూట్లు పొడిచారన్నారు. కూటమి ప్రభుత్వం కేంద్ర పథకాలతో పాటు రాష్ట్రంలో అనేక పథకాలను అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పరుస్తుందన్నారు. మహిళల సంక్షేమనికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందనన్నారు. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు దీపం పథకంతో పాటు, స్త్రీ శక్తి పథకాన్ని అమలు చేస్తుందని ఎంపీ తెలిపారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, టిడిపి నాయకులు వీరభద్ర గౌడ్, వైకుంఠం జ్యోతి తో పాటు బిజెపి, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ కార్యాలయం నందు ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

మన గళం కోడుమూరు: కోడుమూరు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ భాగ్యరత్న అధ్యక్షతన 79వ స్వాతంత్ర దినోత్సవం ఘనంగా జరిగింది. ముందుగా సర్పంచ్ భాగ్యరత్న త్రివర్ణ జెండా ఎగుర వేశారు. ఈ సందర్బంగా సర్పంచ్ మాట్లాడుతూ, పర ప్రభుత్వంకింద వందల సంవత్సరాలు నలిగిన మన దేశాన్ని ఎందరో గొప్ప నాయకుల త్యాగ ఫలితం, మహాత్మ గాంధీ శాంతి యుతంగా బ్రిటిష్ వారిని తరిమి భారత దేశానికి స్వాతంత్రం తెచ్చారని అన్నారు.వక్తలు మాట్లాడుతూ, మైనారిటీ అగ్రకుల పేదలు విద్య, ఉద్యోగా, ఆర్థిక, రాజీకీయ ఎదిగి పెథాందారి వ్యవస్థ నిర్మూలన జరిగినప్పుడే నిజమైన స్వతంత్రం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కిషోర్ కుమార్, ఈఓ అజయ్ భాస్కర్, టిడిపి సీనియర్ నాయకులు హేమాద్రి రెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు సి.బి.లత, కె ఈ రాంబాబు, ల నాయకులు ఆంధ్రయ్య, ఉప సర్పంచ్, మాధులు, వార్డు మెంబర్స్ స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు




# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు..

మన గళం అవుకు : 79వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు శుక్రవారం అవుకు మండలంలో అత్యంత వైభవంగా ముగిసినవి. నంద్యాల జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి చల్లా భవనం నందు జెండాను ఎగరవేసి గౌరవ వందనం సమర్పించడం జరిగింది. అనంతరం త్యాగమూర్తుల త్యాగాన్ని కొనియాడారు. స్థానిక మదర్ మోడల్ హై స్కూల్ నందు స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా కరస్పాండెంట్ ముచ్చులపూరి శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరుపుకున్నారు. జెండా వందనం అనంతరం విద్యార్థులకు స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది.



# సంపాదకీయం

ఇప్పటికీ అందని స్వాతంత్ర్య ఫలాలు

భారత దేశం స్వాతంత్ర్యం సాధించుకొని నేడు 79 సంవత్సరాలు కావస్తున్నా స్వాతంత్ర్య ఫలాలు దేశంలోని ప్రతి పౌరుడికీ సమానంగా లభించకపోవడం మూలంగా స్వాతంత్ర్యానికి అర్థం లేకుండాపోయింది. నాటి స్వాతంత్ర్య పోరాటంలో ఎందరో మహానుభావులు తమ జీవితాలను త్యాగం చేసి, దేశ ప్రజలు స్వదేశంలో స్వపరిపాలలో స్వేచ్ఛ, సమానత్వ సోదరభావ ప్రజాస్వామ్య గణతంత్ర విలువలతో బతకాలని నాడు బ్రిటిష్ పాలకులతో అలుపెరగని పోరాటం చేసి స్వాతంత్ర్యం సాధించి పెడితే, నేడు భారత దేశానికి స్వాతంత్ర్య, గణతంత్రం సాధించుకున్నప్పటికీ అనుకున్న విధంగా సంపూర్ణమైన ప్రగతిని సాధించకపోవడానికి అనేక కారణాలు ఉన్నాయి. అందులో ప్రధానమైనది బ్రిటిష్ పాలకులనుండి విముక్తిఅయి దేశంలో ఉన్న కుల, మతాలకతీతంగా పాలన వ్యవస్థలో సామాజిక న్యాయం లేకపోవడం మూలంగానే నేడు స్వాతంత్ర్య, గణతంత్ర ఫలాలు అన్ని సామాజిక వర్గాలకు సమన్యాయంగా దక్కలేదనట్టుగా అనేక గణాంకాలు పరిశీలిస్తే నిరూపణ అవుతుంది. నాడు మహనీయులు మహాత్మా జ్యోతిరావు ఫూలే, అంబేద్కర్ చెప్పినట్టుగానే బ్రిటిష్ పాలకులు భారతదేశాన్ని వీడి భారతీయులు పాలించుకున్నంత మాత్రాన విప్లవాత్మకమైన మార్పులు రావాని ముందుగానే చెప్పారు. అదే నేడు నిరూపణ అవుతున్నది. కానీ రాజ్యాధికారంలో కుల, మతాలకతీతంగా అన్ని సామాజిక వర్గాలకు సమానత్వం ఉన్నప్పుడే సామాజిక న్యాయం అమలవుతాదని ఫూలే, అంబేద్కర్ మహనీయులు ఆనాడే జోస్యం చెప్పారు. బ్రిటిష్ పాలకులను తరిమివేసి భారతదేశంలో ఉన్న 10% అగ్రవర్ణాలు కేంద్ర, రాష్ట్ర కార్య శాసన న్యాయ నిర్వహణ వ్యవస్థలో అత్యధిక సింహ భాగం ఉండటం మూలంగా పరిపాలన అంగాల్లో సామాజిక న్యాయం లోపించడం మూలంగా భారత దేశంలో సామాజిక న్యాయం లోపించి, దేశ ఆర్థిక వ్యవస్థ బలహీన పడినట్లుగా నిరూపణ అవుతున్నది.

అనేక గణాంకాలు చెప్తున్నట్టుగా భారత దేశంలో 90% సంపద అగ్రవర్ణాల చేతిలో ఉంటే, 10% సంపద అణగారిన వర్గాల చేతుల్లో ఉన్నట్లుగా నిరూపణ అవుతున్నది. అలాంటప్పుడు భారతదేశ ఆర్థిక వ్యవస్థ అమెరికా, చైనా, రష్యాలని వెనక్కి నెట్టేలా ఏ విధంగా నిర్మాణం అవుతాది? గణతంత్ర దేశం కదా మరి గణతంత్రం అనగా ఏంటి? దేశ పరిపాలన, సంపద, వ్యాపారం ఇలా సమస్త రంగాల్లో సమాన వాటాన్ని ప్రతి తలకి పంచుకొని దేశ సహజ వనరులను ప్రతి పౌరుడు అనుభవిస్తూ, దేశ అభివృద్ధికి పాటుపడేలా పనిచేయడమే గణతంత్ర రాజ్యానికి నిదర్శనం. కానీ దేశంలో అలా జరగకుండా, కేంద్ర, రాష్ట్ర అధికారాలు, సంపద, భూమి, సమస్త రంగాలు మైనారిటీలుగా ఉండి, అధికారంలో ఉన్న అగ్రవర్ణాల ఆధీనంలో బందీ అయ్యాయి. కేంద్ర ప్రభుత్వం దేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచ దేశాలతో పోటీపడుతూ బలమైన ఆర్థిక వ్యవస్థ కలిగిన మూడవ, నాల్గవ దేశంగా భారతదేశం అవతరించనున్నదని చెప్తున్నారు.

కానీ అగ్రవర్ణాలతోపాటు సమానంగా అణగారిన వర్గాల సామాజిక, రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక, జీవినవిధానంలో విప్లవాత్మక మార్పు రాకుండా, సామాన్య నిరుపేద కుటుంబాలకి మౌలిక సౌకర్యాలు కల్పించకుండా, కేంద్ర ప్రభుత్వం ఏ విధంగా 3 లేదా 4 ఆర్థిక శక్తి కలిగిన దేశంగా భారతదేశం అవతరించిందో దేశ పౌరులకు ఆధారాలతో సహా రుజువు చేయాలి. నిరూపణ చేయలేకుంటే కేంద్ర ప్రభుత్వం దేశప్రజలను మభ్యపెడుతున్నదని చెప్పడానికి నిదర్శనం! కానీ దేశంలో 100 కోట్లుకు పైగా ఉన్న అణగారిన వర్గాలకి నేటికి మౌలిక సదుపాయాలు లేక ఏదో భారత రాజ్యాంగ పుణ్యమా అని కొంత మెరుగైన జీవితాన్ని గడపగలుగుతున్నారు. అంతేగాని అణగారిన వర్గాలకు అంబేద్కర్, భారత రాజ్యాంగం చేసిన మేలు తప్ప. అందుకు అతీతంగా దేశ అగ్రవర్ణ పాలకులు చేసిన మేలు శూన్యం. దానికి నిదర్శనమే దేశంలో అణగారిన వర్గాలు అస్వతంత్రులుగా బతుకుతూ కార్మిక, కూలీలుగా వెట్టి చాకిరీ చేస్తూ జీవనాన్ని కొనసాగిస్తున్నారు. కానీ భారతదేశానికి స్వాతంత్ర్యాన్ని సాధించుకున్న తదనంతరం నేటి వరకు కేంద్ర, రాష్ట్ర పరిపాలన వ్యవస్థలో అన్ని సామాజిక వర్గాలకు సమాన వాటా ఇచ్చి, అదే విధంగా దేశ సంపదలో, సమస్త రంగాల్లో సమాన వాటాను పంపిణీ చేసి, ప్రభుత్వ అంగాలైన శాసన కార్య న్యాయ వ్యవస్థలో అన్ని సామాజిక వర్గాలకి సమాన వాటా ఇచ్చి ఉన్నట్లయితే నేడు భారత దేశమే ప్రపంచ దేశాలకు పెద్దన్నగా ఉండేది. కాబట్టి ఇప్పటికైనా అగ్రవర్ణ పాలకులు పరివర్తన చెంది, భారతదేశ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని, సామాజిక, రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక పరివర్తన దృష్టిలో పెట్టుకొని రాజ్యాధికారంలోను సమస్త రంగాల్లో దేశంలో ఉన్న అన్ని సామాజిక వర్గాలకు సమాన వాటా ఉండేలాగా గొప్ప మనసు చేసుకొని అగ్రవర్ణ పాలకులు, వ్యాపారులు పరివర్తన చెంది మన పూర్వీకులు సాధించి పెట్టిన స్వాతంత్ర్య, గణతంత్ర దేశానికి పరిపూర్ణమైన అర్థం వచ్చేలా జీవించాలి! లేకుంటే భవిష్యత్తులో అగ్రవర్ణాల భూస్వామ్య, పెట్టుబడిదారీ అసమానత్వ పాలనకు వ్యతిరేకంగా, సామాజిక న్యాయం కోసం 10% అగ్రవర్ణాలకు, 90% అణగారిన వర్గాలకు మధ్య సామాజిక, రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక, సమన్యాయం కోసం మరో స్వాతంత్ర్య సంగ్రామం పుట్టినా ఆశ్చర్యం లేదు! కాబట్టి బుద్ధిజీవులైన మానవులుగా కుల, మత తారతమ్యాలు లేకుండా ప్రతి పౌరుడికీ దేశ స్వాతంత్ర్య, గణతంత్ర ఫలాలు అందించడమే నేడు పాలకులపై ఉన్న తక్షణ, సహజ కర్తవ్యం. ఇట్టి విషయాన్ని దేశ పౌరులకు తెలిసేలా ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని రక్షించే కీలక భాగమైన ప్రింట్ మరియు ఎలక్ట్రాన్ మీడియా కూడా నిరంతరం అనేక విధాలుగా ప్రచారం చేయాల్సిన అవసరం మీడియా రంగంపై కూడా ఉన్నదనే విషయాన్ని మేధావులు, విద్యావంతులు, సామాన్యులు సైతం గ్రహించాల్సిన చారిత్రక సత్యం.

## ప్రజల కోసమే మంత్రి బీసీ.. బందర్లపల్లి గ్రామస్తులు.




మన గళం కొలిమిగుండ్ల : ప్రజా సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించడమే మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ధ్యేయం అని నంద్యాల జిల్లా బనగానపల్లె నియోజకవర్గం కొలిమిగుండ్ల మండలం బందర్ల పల్లె గ్రామస్తులు శుక్రవారం అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో బందర్ల పల్లె గ్రామానికి రాష్ట్ర రోడ్డు, భవనాల, పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తమ గ్రామానికి రావడం జరిగింది. అప్పుడు గ్రామస్తులు, విద్యార్థులు తమ ఊరికి ఒక బస్సు సౌకర్యం కల్పించాలని కోరుకోవడం జరిగిందని ఆయన సానుకూలంగా స్పందించి ఏపీఎస్ఆర్టీసీ ఉన్నత అధికారులతో మాట్లాడి బస్సును ఆగస్టు 15న నుండి తమ గ్రామానికి బస్సును నడపడం జరిగిందని తెలిపారు. తాడిపత్రి బస్సు డిపో ఉదయం 8:30 కు , సాయంత్రం 4:15 అంకిరెడ్డి పల్లె నుండి బందర్ల పల్లెకు బస్సు నడుపుతున్నట్లు ఆర్టీసీ యాజమాన్యం తెలిపినట్లు గ్రామస్తులు తెలిపారు. దీంతో పాఠశాల, కాలేజీకి వెళ్లే విద్యార్థులు సరైన సమయానికి పాఠశాల చేరుకోవచ్చని విద్యార్థులు అందం వ్యక్తం చేశారు.

## ఘనంగా నిర్వహించిన స్వతంత్ర వేడుకలు పాల్గొన్న బిఎస్ఎఫ్ జవాన్ వెంకటేష్





మన గళండోన్ పట్టణంలోని పాత పేట నందు నాలుగో బూతు లో బిజెపి ఎస్సీ మోర్చా నంద్యాల జిల్లా అధ్యక్షులు భరణి రమేష్ ఆధ్వర్యంలో 79వ స్వతంత్ర వేడుకలు ఘనంగానిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఆపరేషన్ సింధూరు 2025 మే 7న పాల్గొన్న యుద్ధ వీరుడు బిఎస్ఎఫ్ జవాన్ వెంకటేశు గారిని ఆహ్వానించారు. ఆయన జాతీయ పతాకం ఎగరవేయడం జరిగింది. ఆయన సందర్భంగా మాట్లాడుతూ దేశానికి స్వతంత్రం తీసుకు వచ్చినటువంటి సుభాష్ చంద్రబోస్ ఈ దేశం కోసం ఆజాద్ హిందూ సౌజు సమస్తను స్థాపించిన దేశానికి స్వతంత్రం తీసుకొచ్చారు. సుభాష్ చంద్రబోస్ వారి అడుగుజాడల్లో ఎందరో యువకులు నడుస్తూ దేశం కోసం సైనికులుగా మారి వారి ప్రాణాలను అర్పిస్తున్నారు. ఆపరేషన్ సింధూరు లో మురళి నాయక్ వంటి సైనికులు వీరమరణం పొంది ఎప్పటికీ చిరంజీవిలుగా నిలిచి ఉంటారు. ఎందరో భారతీయుల ప్రాణ త్యాగం వల్ల మనకు స్వతంత్రం వచ్చిందని తెలియజేశారు. ఈ జెండా వందనం లో పాల్గొన్న వారు లక్ష్మీదేవి, భరణి ,పద్మావతి ఈరమ్మ ,శివమ్మ ,వడ్డె శీను ,కిష్టప్ప, చిన్న ,రామ తులసి, రామాంజనేయులు, బుజ్జి ,రాము, రాఘవ ,లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నిర్వహించిన 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు





మన గళండోన్ 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని డోన్ మున్సిపల్ కార్యాలయంలో జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డోన్ శాసనసభ్యులు శ్రీ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి జెండాను ఎగురవేసి, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయ స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, స్వాతంత్ర్యం అనేది త్యాగం, ఐక్యత, దేశభక్తి ఫలితం అని పేర్కొన్నారు. అభివృద్ధి పథంలో ముందుకు సాగాలంటే ప్రతి పౌరుడు తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదుగా ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు కమాండ్మెంట్ (ప్రశంస) సర్టిఫికేట్లు ప్రదానం చేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు ,కార్యకర్తలు స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## త్యాగధనుల పోరాటపలం..

– పత్తికొండ గురుకుల పాఠశాలలో జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే శ్రీ.కే.ఈ.శ్యామ్ కుమార్




మన గళం ,పత్తికొండ: సమరయోధుల పోరాటపలం మన స్వతంత్ర దినం గొప్పదనం అని ఎమ్మెల్యే కె శ్యాంబాబు అన్నారు. 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా శుక్రవారం పత్తికొండ బాలికల గురుకుల పాఠశాలలో ఆయన జెండాను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నాటి యోధుల చరిత్రను మనం ఎప్పుడు గుర్తించుకోవాలన్నారు. నేటి విద్యార్థులే రేపటి దేశభవితకు వారసులని ప్రతి విద్యార్థి ఉత్తమ లక్ష్యంతో ముందుకు సాగి మంచి ఫలితాలు సాధించాలన్నారు. పాఠశాలలో పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులకు ఆయన సొంత ఖర్చులతో ను అందించారు. క్రీడల్లో ప్రతిభ చూపిన బాలికలను ఆయన అభినందించారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు విన్యాసాలు ఆయన తిలకించారు. విద్యతోపాటు, క్రీడలు వివిధ పోటీలలో ప్రతిభ చూపే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులను ఆయన అభినందించారు.




## 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు - ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి గారు పతాకావిష్కరణ



మన గళం కర్నూలు: కోడుమూరు నియోజకవర్గం లోని కర్నూలు మండలంలో ఇండియా పారా మిలిటరీ ఎక్స్ సర్వీస్మెన్ అసోసియేషన్ నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ముఖ్య అతిథిగా విచ్చేశారు ఎమ్మెల్యే జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, సలాములు అర్పించారు. అనంతరం దేశభక్తి గీతాలు ఆలపించారు మొదటగా ఆపరేషన్ సింధూర్లో భాగంగా జరిగిన దాడుల్లో మరణించిన జవాన్ల కోసం కొద్దిసేపు మౌనం పాటించారు అనంతరం మాజీ సైనికులను ఎమ్మెల్యే సన్మానించారు ఈ వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "దేశ రక్షణలో పారా మిలిటరీ దళాల త్యాగం అమూల్యం. వారు సరిహద్దుల్లో చేసిన త్యాగాలు, అంతర్గత భద్రత కోసం చేసిన సేవలు ఎప్పటికీ మరువరానివి" అని అన్నారు. యువతలో దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావం పెంపొందించు కోవాల్సిన అవసరాన్ని వివరించారు ముఖ్యంగా వారు చెప్పిన సమస్యల గురించి డి విష్ణువర్ధన్ రెడ్డి మరియు నేను కలిసి కలెక్టర్ గారి దృష్టికి మరియు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి దృష్టికి తీసుకెళ్లామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పారా మిలిటరీ మాజీ సైనికులు, వారి కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలు. అధికారులు తదితరులు పాల్గొన్నారు

## సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు




మనగళం, నంద్యాల : నంద్యాల జిల్లా సహకార అధికారి కార్యాలయము నందు శుక్రవారం సమాచార హక్కు చట్టం 2005 పై అవగాహన కార్యక్రమం జరిగినది. నంద్యాల డీసీఓ ఎన్. రామాంజనేయులు ఆధ్వర్యంలో సమావేశం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ప్రజలకు వజ్రాయుధం లాంటిదన్నారు. ప్రభుత్వ శాఖల నుండి తగిన సమాచారం పొందవచ్చున్నారు.

## సున్నిపెంట ఐ.టి.డి.ఏ ఆధ్వర్యంలో 79వ స్వా తంత్ర దినోత్సవ వేడుకలు

మనగలం : పి.టి.జి.-చెంచు ,శ్రీశైలం వారి కార్యాలయములో జరిగిన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భముగా ప్రాజెక్ట్ అధికారి శ్రీ. కే.వెంకట శివ ప్రసాద్ గారు జెండా వందనముతో ప్రారంభించి ,స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు . తదుపరి ప్రభుత్వ విధులలో ఉత్తమ సేవలనందించిన, అధికారులు, మరియు సహాయ సిబ్బంది వారికీ ప్రశంసా పత్రాలను బహుకరించినారు.



## కోడుమూరు అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

మన గళం కోడుమూరు: కోడుమూరు అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శ్రీ రాములవారి దేవాలయం నందు ఘనంగా జరిగాయి ఇందులో ముఖ్య అతిథులుగా ఎంఈఓ శ్రీమతి లక్ష్మీబాయి ఎస్సై నీలకంటేశ్వర పాల్గొన్నారు. ఇందులో వక్తలు మాట్లాడుతూ సంఘర్షణ పరిస్థితుల్లో విద్యార్థులు చొరచూపాలని సెల్ఫోన్ విషయాలకు దూరంగా ఉండాలని తల్లిదండ్రులకు విధేయులుగా ఉండాలని సూచించడం జరిగినది. ఇందులో మండల్ టాపర్స్ కు ప్రభుత్వ ప్రైవేటు స్కూళ్ల నుంచి ప్రధమ ద్వితీయ మార్కుల సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు మెమొంటోళ్లు అందజేయడం జరిగినది. ముఖ్యంగా ప్రస్తుతం కోడుమూరు పట్టణం నందు ఏడు మంది కానిస్టేబుల్ సెలక్షన్ కు ఎన్నికైన అభ్యర్థులకు 1116/- రూపాయలు ప్రోత్సాహక బహుమతిగా ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా స్వచ్ఛభారత్ కింద ఆర్ట్ ఆల్ ఇండియా లెవెల్ కాంపిటీషన్లో ఎన్నికైనటువంటి బోయ చైతన్య కుమార్ కు మెమొంటో ఇవ్వడం జరిగింది. ఇందులో %ఎంఎ% ఆధ్యక్షులు డాక్టర్ షాకీర్ జనరల్ సెక్రటరీ బి జయన్న గౌరవాధ్యక్షుడు వెంకట్రాం రెడ్డి వ్యవస్థాపకులు రాముడు కృష్ణయ్య ఎస్ ఎస్ సమాజ అధ్యక్షుల రాంప్రసాద్ ఎంపిటిసి దానకర్ణ హనుమంతప్ప జయరాం ఉషనప్ప స్వామి బలరాం మరియు ప్రభుత్వ ప్రైవేటు స్కూల్ విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎన్నికైనటువంటి అభ్యర్థులు మొదలైన వారు పాల్గొన్నారు



## రక్తదాన శిబిరానికి విశేష స్పందన - ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ లలిత



మన గళం బనగానపల్లె : స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని యూత్ బ్లడ్ గ్రూప్ సహకారంతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల బనగానపల్లె యందు తలసేమియా వ్యాధిగ్రస్తుల కొరకు రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. రక్తదాన శిబిరాన్ని కళాశాల ప్రిన్సిపాల్ లలిత ప్రారంభించారు. ప్రిన్సిపాల్ లలిత పిలుపుమేరకు ఈ కార్యక్రమంలో 60 మంది యువత విద్యార్థులు పాల్గొని రక్త దానం చేశారు. ఈ కార్యక్రమం విజయవంతం చేసినందుకు ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు యూత్ బ్లడ్ గ్రూప్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బాబునాథ్ , బడే సాహెబ్ ,వసుంధరమ్మ , ఉమామహేశ్వర్ రెడ్డి , రామకృష్ణ , కౌశల్యాదేవి సూర్యనారాయణ సుధాకర్ రెడ్డి, నీతమ్మ , రవి, వరలక్ష్మి , ఆంజనేయులు మరియు విద్యార్థులు అందరూ పాల్గొన్నారు .

## బొప్పన సుజాతకు స్మారక ప్రశంసా పత్రం

మనగళం, నంద్యాల : జిల్లాలోనే అవయవదానం చేసిన మొట్టమొదటి మహిళ బొప్పన సుజాత సేవలను స్మరిస్తూ గౌరవ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజకుమారి చేతుల మీదుగా ఆమె తల్లిదండ్రులకు కమెండేషన్ సర్టిఫికెట్ను అందజేశారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ ప్రతినిధులు దస్తగిరి పర్ల నాగేశ్వరరావు, ఉస్మాన్ బాషా, మద్దిలేటి, డిఎఫ్ఓ అబ్దుల్ సమీ, సుజాత తల్లిదండ్రులు పుల్లమ్మ నాగేంద్ర గౌడ్, సోదరుడు సునీల్, సోదరి విజయ తదితరులు పాల్గొన్నారు. ఏడు మంది జీవితాలలో వెలుగు నింపిన సుజాత అవయవదానానికి సహకరించిన వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.




## ముజాఫర్ నగర్ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

మనగళం, కల్లూరు : ముజాఫర్ నగర్ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ హై స్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఉర్దూ పాఠశాలలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సీపీఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ సాయిబాబా,కే.సుధాకరప్ప , డీవైఎఫ్ఐ నగర కార్యదర్శి హుస్సేన్ బాషా హాజరై అమర వీరుల త్యాగాలను గుర్తు చేశారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరాముడు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉర్దూ ప్రధానోపాధ్యాయులు సి వీరేష్, పాఠశాల చైర్మన్లు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం


- స్త్రీ శక్తి పథకం ఆర్థికంగా భారమైనా ఇచ్చిన మాటకు కట్టుబడి అమలు
- మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి





మనగళం, నంద్యాల: మహిళల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సీఎం నారా చంద్రబాబు నాయుడు స్త్రీ శక్తి పథకాన్ని విజయవాడలోని పండిట్ నెహ్రూ బస్టాండ్ లో లాంఛనంగా ప్రారంభించడం జరిగింది. ఈమేరకు నంద్యాల జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా తో కలిసి స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని గతంలో ఇచ్చిన హామీ ప్రకారం మహిళలు ఆర్టీసీ బస్సులలో ఉచితంగా ప్రయాణించేందుకు ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ పథకం ద్వారా ఆర్థికంగా భారమైనప్పటికీ ఇచ్చిన మాట తప్పకుండా స్త్రీ శక్తి పథకాన్ని అమలు చేయడం జరిగిందన్నారు.ఈ పథకం కింద పల్లెవెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, మెట్రో ఎక్స్ప్రెస్, సిటీఆర్డినరీ, ఎక్స్ప్రెస్ వంటి 5 రకాల ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచిత ప్రయాణం చేయవచ్చునన్నారు. ఇందుకోసం మహిళలు ఓటర్ ఐడి, ఆధార్, రేషన్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, వంటి గుర్తింపు కార్డులను బస్సు కండక్టర్కు చూపించాల్సి ఉంటుందన్నారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని అనేక పథకాలు అమలు చేయడం జరుగుతోందని, సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సి .విష్ణు చరణ్, ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం దేవస్థానంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు






మనగళం శ్రీశైలం : దేవస్థానంలో ఈ రోజు (15.08.2024) 79వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించబడ్డాయి. కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు, పలువురు శాఖాధిపతులు, విభాగాధిపతులు, సిబ్బంది. శివసేవకులు, ఎస్.పి.ఎఫ్ సిబ్బంది, హెూంగార్డు సిబ్బంది ఈ కార్యక్రమములో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవస్థాన పరిపాలన కార్యాలయభవన ప్రాంగణంలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమములో ముందుగా ఆలయసంప్రదాయాన్ని అనుసరించి మహాగణపతిపూజ జరిపించ బడింది. తరువాత జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి పుష్పమాల అర్పించబడింది. అనంతరం స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బంది, హెూంగార్డు సిబ్బంది, పతాకవందనం చేశారు. తరువాత కార్యనిర్వహణాధికారి జాతీయపతాకావిష్కరణ చేశారు. అనంతరం జాతీయగీతం ఆలాపించబడింది. అనంతరం కార్యనిర్వహణాధికారివారు ప్రసంగిస్తూ ఎందరో దేశభక్తుల, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగా లభించిన స్వేచ్ఛ స్వాతంత్ర్యాలను మనం అనుభవిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్యోద్యమ ఘట్టాలను వివరించారు. ఇంకా వారు తమ ప్రసంగంలో గత సంవత్సరకాలములో దేవస్థానం సాధించిన ప్రగతిని తెలియజెప్పారు. క్షేత్రాన్ని దర్శించే భక్తుల సంఖ్య రోజురోజుకు అధికమవుతోందని, భక్తులరద్దీకనుగుణంగా ఆయా సౌకర్యాలు కల్పించాల్సి అవసరం ఉందన్నారు. భక్తులరద్దీకనుగుణంగా ఆయా సౌకర్యాల కల్పనకు దేవస్థానం తగు చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. ఒకవైపు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడంతో పాటు, క్షేత్రాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు మరిన్ని చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. క్షేత్రాభివృద్ధి అనేది నిరంతరం జరిగే ప్రక్రియ అని పేర్కొన్నారు. సిబ్బంది అందరు కూడా క్షేత్రాభివృద్ధిలో తమవంతు పాత్రను పోషించాలన్నారు. ఈ ప్రసంగంలో వారు దేవస్థానంలోని ఆయా విభాగాలు గత సంవత్సరకాలంగా సాధించిన ప్రగతిని కూడా వివరించారు. కాగా కార్యక్రమములో భాగంగా పతావిష్కరణ తరువాత శ్రీ సాయిలిక్షితశ్రీ, లిక్షితా శ్రీ నృత్య కళాశాల, నందికొట్కూరు వారు దేశభక్తి గేయాలకు సంప్రదాయ నృత్యాన్ని ప్రదర్శించారు.

## శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారికి ఊయల సేవ

మనగళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (15.08.2025) సాయంత్రం శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయల సేవను నిర్వహించనున్నది. ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి, మూలానక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది. అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామి అమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడశోపచార పూజ జరిపించబడుతుంది. తరువాత చివరగా ఊయల సేవ నిర్వహించబడుతుంది. ఊయల సేవను పురస్కరించుకుని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పాలంకరణ, పుష్పార్చనలు జరిపించబడుతాయి.. అపుష్పాలంకరణకు గాను పలుపుష్పాలు వినియోగించడం జరుగుతుంది.



## ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు మండల కేంద్రంలోని చిల్లబండ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చిల్లబండ భాష ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉత్తమ పౌరులుగా ఎదగాలన్నారు విద్యార్థి దశలో భవిష్యత్తు లక్ష్యాలను నిర్దేశించుకోవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రాముడు, ఉపాధ్యాయులు వెంకటేష్, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.



# శ్రీశైలం అటవీ శాఖ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



సున్ని పెంట ఫారెస్ట్ రేంజ్ ఆఫీస్ నందు డిప్యూటీ డైరెక్టర్ ప్రాజెక్ట్ టైగర్ ఆత్మకూరు వారి ఆదేశాల మేరకు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, శ్రీశైలం శ్రీ పి. రామకోటి వారి అధ్వర్యంలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనముగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రములో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వారు మాట్లాడుతూ ఎంతో మంది మహానుభావుల త్యాగ ఫలితముగా మనకు స్వాతంత్ర్యము లభించింది వారిని స్మరించుకోవడం ముఖ్య కర్తవ్యం. ఫారెస్ట్ సిబ్బంది వారు మొక్కలు నాటాలి, చెట్లని పెంచాలి, జంతువులను సంరక్షించడం మన అందరి బాధ్యత మరియు ఫారెస్ట్ సిబ్బంది అటవీ రక్షణలో ముందుండాలని ఈ సందర్భముగా స్వాతంత్ర్య దినోత్సవము గురించి సిబ్బందికి తెలియజేయడం జరిగింది. ఈ కార్యకరములో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్, శ్రీ ఎస్. బషీర్ అహమ్మద్, శ్రీశైలం ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్, శ్రీ కె.మదన్ కుమార్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్స్ శ్రీ పి.సలాం అల్లా, శ్రీ జి.దర్గయ్య, ఫారెస్ట్ రేంజ్ సిబ్బంది మరియు ప్రొటెక్షన్ వాచర్లు అందరు పాల్గొనడం జరిగింది.



# శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి అన్నప్రసాదానికి విరాళం



మనగళం శ్రీశైలం : హైదరాబాద్ వారి చే 15.08.2025 శాశ్వత అన్నప్రసాద పథకానికి విరాళం రూ.1,01,116 /-లను శ్రీ శంకర వెంకట కామేశ్వరరావు, హైదరాబాద్ వారు అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు యం. రవికుమార్కు అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి

# ఎనిమిది నెలల గరిష్టానికి వాణిజ్య లోటు



మనగళం భారతదేశ ఎగుమతుల కంటే దిగుమతులు ఎక్కువగా ఉండటంతో వాణిజ్య లోటు అమాంతం పెరిగింది. ప్రస్తుత ఏడాది జులైలో సరుకుల ఎగుమతులు 7.29 శాతం పెరిగి 37.24 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. గతేడాది ఇదే కాలంలో 34.71 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. కాగా.. గడిచిన జులైలో దిగుమతులు 8.6 శాతం పెరిగి 64.59 బిలియన్ డాలర్లకు చేరాయి. గతేడాది జులైలో 59.49 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. గడిచిన నెలలో ఎగుమతుల కంటే దిగుమతులు ఎక్కువగా ఉండటంతో వాణిజ్య లోటు 27.35 బిలియన్లకు పెరిగింది. ఇది 8 నెలల గరిష్ఠ స్థాయి కావడం గమనార్హం. 2024 ఇదే జులైలో 24.77 బిలియన్ల లోటు చేసుకుంది.జూన్ 2025లోని 35.14 బిలియన్ల డాలర్ల ఎగుమతులతో పోల్చితే జులైలో పెరిగాయి. ఇందుకు ప్రధానంగా ఎలక్ట్రానిక్స్, ఫార్మాస్యూటికల్స్, ఇంజనీరింగ్ గూడ్స్, సముద్ర ఉత్పత్తులు, మాంసం, డైరీ ఉత్పత్తులు మద్దతును అందించాయని వాణిజ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ రంగాల్లో బలమైన పనితీరు ఎగుమతులను పెంచిందని పేర్కొంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి జులైలో కాలంలో సరుకుల ఎగుమతులు 3.07 శాతం పెరిగి 149.2 బిలియన్ డాలర్లుగా చోటు చేసుకున్నాయి. దిగుమతులు 5.36 శాతం పెరిగి 244.01 బిలియన్ డాలర్లుగా చోటు చేసుకున్నాయి. దీంతో ఈ కాలంలో వాణిజ్య లోటు 94.81 బిలియన్ డాలర్లకు చేరింది. అమెరికా అధిక టారిఫ్‌లు ప్రస్తుత, వచ్చే మాసాల్లో ఎగుమతులపై తీవ్ర ప్రభావం చూపనున్నాయని నిపుణులు సహా ఆ పరిశ్రమ వర్గాలు తీవ్ర ఆందోళనలో ఉన్న విషయం తెలిసిందే.

# అంకాళమ్మ వారికి విశేష పూజలు



మనగళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం శ్రీశైలక్షేత్ర గ్రామదేవత అయిన శ్రీ అంకాళమ్మవారికి ఈ రోజు (15.08.2025) ఉదయం అభిషేకం, విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతీ శుక్రవారం రోజున శ్రీఅంకాళమ్మవారికి దేవస్థానం సేవగా (సర్కారిసేవగా) ఈ విశేషపూజ జరిపించబడుతోంది. ఇందులో భాగంగా శ్రీఅంకాళమ్మవారికి అభిషేకం, విశేషఅర్చనలు, పుష్పాలంకరణ, కుంకుమార్చనలు జరిపించబడ్డాయి. కాగా శ్రీశైల క్షేత్రానికి గ్రామదేవతగా చెప్పబడుతున్న అంకాళమ్మ ఆలయం, ప్రధాన ఆలయానికి ఎదురుగాగల రహదారికి చివరలో కుడివైపున ఉత్తరముఖంగా ఉంది. ప్రకృతి శక్తుల యొక్క కళలే గ్రామ దేవతలని దేవీభాగవతంలో చెప్పబడింది. కాగా ఈ ప్రకృతి అంతా ఆదిపరాశక్తి స్వరూపమేనని మన ఆర్షవాఙ్మయం చెబుతోంది. చతుర్భుజాలను కలిగిన ఈ దేవి నాలుగు చేతులలో కుడివైపున క్రింది నుండి పైకి వరుసగా కత్తి, సర్పంలో చుట్టబడిన డమరుకం ఉండగా, ఎడమవైపున పానపాత్ర, త్రిశూలం ఉన్నాయి. కిరీట మకుటం గల ఈ దేవి వస్త్రాలంకురాలై కర్ణాభరణాలను, కంఠాభరణాలను కలిగి ఉంటుంది. కాగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజ జరిపించబడింది. ఆ తరువాత లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. అనంతరం పంచామృతాభిషేకం, హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, పుష్పోదకం, జలముతో విశేష అభిషేకం అర్చనలు నిర్వహించబడ్డాయి.

# సాంస్కృతిక కార్యక్రమాలు

మనగళం శ్రీశైలం : దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈ రోజు (14.08.2025) లీక్షితాశ్రీ నృత్యకళాశాల, నందికొట్కూరు వారిచే సంప్రదాయ నృత్య కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్యం కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో ప్రణవాకారం, శివస్తుతి, లింగాష్టకం, శివ తాండవం, మహాదేవశివ, అయిగిరినందిని తదితర గీతాలకు డి. విక్షితాశ్రీ, పునర్విత, కల్యాణి, ప్రజ్ఞ్య తదితరులు నృత్యప్రదర్శన చేయడం జరుగుతోంది. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.




# జూలై ఎగుమతుల్లో 7 శాతం వృద్ధి

మనగళం : ఎగుమతుల రంగం రెండు నెలల క్షీణతకు స్వస్తి పలికింది. జూలైలో ఎగుమతులు 7.29 శాతం వృద్ధితో 3,724 కోట్ల డాలర్లుగా (రూ.3.24 లక్షల కోట్లు) నమోదయ్యాయి. ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్, వజ్రాభరణాలు, ఫార్మా, కెమికల్స్ రంగాలు ఈ వృద్ధికి ఊతం ఇచ్చాయి. అదే సమయంలో వాణిజ్య లోటు మాత్రం 8 నెలల గరిష్ఠ స్థాయి 2,735 కోట్ల డాలర్లకు (రూ.2.38 లక్షల కోట్లు) దూసుకుపోయింది. గత ఏడాది నవంబరులో నమోదైన వాణిజ్య లోటు 3,177 కోట్ల డాలర్ల (రూ.2.76 లక్షల కోట్లు) తర్వాత నమోదైన గరిష్ఠ స్థాయి ఇదే. గురువారం వాణిజ్య శాఖ విడుదల చేసిన గణాంకాల ప్రకారం దిగుమతులు 8.6% వృద్ధితో 6,459 కోట్ల డాలర్లకు (రూ.5.62 లక్షల కోట్లు) చేరాయి. ట్రంప్ సుంకాల నేపథ్యంలోనూ భారత్-అమెరికా దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం పెరుగుతోంది. జూలైలో మన దేశం అమెరికాకు 801 కోట్ల డాలర్ల విలువైన సరుకులు ఎగుమతి చేసి,..ఆ దేశం నుంచి 455 కోట్ల డాలర్ల విలువైన సరుకులు దిగుమతి చేసుకుంది. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే జూలైలో భారత ఎగుమతులు 19.94 శాతం పెరగగా, దిగుమతులు 13.78 శాతం పెరిగాయని కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి నాలుగు నెలల్లోనూ అమెరికాకు మన ఎగుమతులు 21.64 శాతం పెరిగి 3,353 కోట్ల డాలర్లకు చేరాయి. ఆ దేశం నుచి మన దేశానికి వచ్చే దిగుమతులూ 12.33 శాతం పెరిగి 1,741 కోట్ల డాలర్లకు చేరాయి.




# ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- మంత్రి టి.జి భరత్





మనగళం, కర్నూలు సిటీ : ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని(స్త్రీ శక్తి పథకం) మహిళలు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. కర్నూలు బస్టాండ్ లోని 9వ నంబర్ ప్లాట్ ఫాం వద్ద బస్సుకు పూజ చేసి టెంకాయకొట్టి స్త్రీ శక్తి పథకాన్ని మంత్రి ప్రారంభించారు. మంత్రి ... జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి తదితర అధికారులతో కలిసి బస్టాండు నుండి కలెక్టరేట్ వరకు, అక్కడి నుండి తిరిగి మళ్లీ బస్టాండు వరకు బస్సులోనే వచ్చారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంపై భారం పడినప్పటికీ సంక్షేమ పథకాలన్నీ ప్రజలకు అందిస్తున్నామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. మాజీ ముఖ్యమంత్రి సీఎం చంద్రబాబు వయస్సును ఉద్దేశించి మాట్లాడటం బాధాకరం అన్నారు. ప్రతిఒక్కరికీ వయస్సు పెరుతూనే ఉంటుందనే విషయాన్ని మరవకూడదన్నారు. ఇప్పటికైనా తన స్థాయికి తగ్గట్టుగా వ్యవహరించాలని మంత్రి టీజీ... వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి సూచించారు.

# ఫుడ్ డెలివరీ రంగంలో కొత్త పోటీదారు




మనగళం : దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఫుడ్ డెలివరీ రంగంలోకి కొత్త పోటీదారు అడుగుపెట్టింది. బైక్ టాక్సీ సేవలకు పేరుగాంచిన రాపిడో, ఇప్పుడు రాపిడో ఓన్లీ అనే ప్రత్యేక ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ అనే యాప్‌ను ప్రారంభించింది.బుధవారం ఈ యాప్‌ను అధికారికంగా లాంచ్ చేస్తూ, తొలి దశలో బెంగళూరులో సర్వీసులు ప్రారంభిస్తున్నట్లు కంపెనీ ప్రకటించింది. ర్యాపిడో ఓన్లీ సేవలు ప్రారంభ దశలో బైరసంద్ర, తవరేకేరీ, మడివాలా లేఅవుట్, హొసూర్-సర్జాపుర రోడ్, కోరమంగళ ప్రాంతాల్లో టెస్టింగ్ రూపంలో అందుబాటులో ఉంటాయి. ఈ సేవలను అమలు చేయడానికి ర్యాపిడో ఙతీశ్రీఇ టెక్నాలజీస్ పేరుతో అనుబంధ సంస్థను ఏర్పాటు చేసింది.కంపెనీ ప్రకారం, ర్యాపిడో ఓన్లీ డెలివరీ ఛార్జీలు ప్రస్తుతం మార్కెట్‌లో అగ్రస్థానంలో ఉన్న జొమాటో, స్విగ్గీ కంటే సుమారు 15% తక్కువగా ఉంటాయి. అదేవిధంగా రెస్టారెంట్లపై ఎక్కువ కమీషన్ వసూలు చేయకుండా, స్థిరమైన తక్కువ ఫీజుతో సేవలను అందించనున్నట్లు తెలిపింది.ఘఱజూఱఅఞశీ ాఽఅశ్రీఎ యాప్ ఇప్పటికే గూగుల్ ప్లే స్టోర్లో అందుబాటులో ఉంది. ర్యాపిడోకు ప్రస్తుతం ఉన్న 10 మిలియన్ వాహనాలను ఈ సేవలకు వినియోగించనుంది. సమయాన్ని, ఖర్చును తగ్గించేందుకు సమీప ప్రాంతాల ఆర్డర్లను మాత్రమే డ్రైవర్‌లకు కేటాయించే విధానం అమలు చేయనుంది.

# తయారీకి అధిక టారిఫ్‌ల ముప్పు

మనగళం : అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ విధించిన అధిక టారిఫ్‌లు భారత తయారీ రంగానికి ముప్పుగా మారాయని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భారత ఉత్పత్తులపై 50 శాతం సుంకాలు దేశ ఎగుమతి రంగాన్ని సంక్షోభంలోకి నెట్టనున్నాయని తెలిపారు. ముఖ్యంగా చిన్న తరహా వ్యాపారాలు తీవ్ర సవాళ్లను ఎదుర్కోనున్నాయి. అధిక టారిఫ్‌లతో మేక్ ఇన్ ఇండియా ద్వారా భారత్‌ను తయారీ కేంద్రంగా మార్చాలనే కేంద్ర లక్ష్యం నీరుగారనుందని పరిశ్రమ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. యూఎస్ చర్యలు తయారీకి పెద్ద ఎదురుదెబ్బగా మారనున్నాయని హెచ్చరికలు వస్తోన్నాయి. అధిక టారిఫ్‌లు ముఖ్యంగా దేశంలోని వస్త్ర రంగంపై తీవ్ర ప్రభావం చూపనున్నాయని, అమెరికాకు ఎగుమతి చేస్తోన్న సుమారు 4 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.35వేల కోట్లు) విలువైన దుస్తులు ప్రమాదంలో పడ్డాయని అప్పారెల్ ఎక్స్‌పోర్ట్ అండ్ ఎగుమతుల ప్రమోషన్ కౌన్సిల్ (ఏఈపీసీ) సెక్రెటరీ జనరల్ మిథిలేశ్వర్ ఠాకూర్ ఆందోళన వ్యక్తం చేశారు.

# ఆసియా కప్ 2025.. టీమ్ ఎంపికలో ఉత్కంఠ,




మనగళం : ఆసియా కప్ 2025 కోసం భారత జట్టును మరో వారం రోజుల్లో ప్రకటించే అవకాశముంది. అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలెక్షన్ కమిటీ ఇప్పటికే జట్టు ఎంపికకు సంబంధించిన చర్చలు వేగవంతం చేసింది. ప్రతిష్టాత్మకమైన ఈ టోర్నీకి సిద్ధమవుతున్న భారత్, సరైన సమతుల్యత కలిగిన జట్టును ఎంపిక చేయాలని చూస్తోంది. ఇదిలా ఉంటే, టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ జపాన్ పర్యటనకు వెళ్లినట్లు వార్తలు వెలువడడం, అభిమానుల మధ్య కొంత గందరగోళాన్ని కలిగించింది. ఆసియా కప్ తలుపుతడుతున్న తరుణంలో కెప్టెన్ దేశం వెలుపల ఉండటం విమర్శలకూ, సందేహాలకూ దారితీస్తోంది. తాజాగా హెర్నియా సర్జరీ చేసిన సూర్యకుమార్ ప్రస్తుతం కోలుకునే దశలో ఉన్నాడు. కొన్ని వారాలుగా విశ్రాంతిలో ఉన్న అతను, ఇటీవలే బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీలో ప్రాక్టీస్ తిరిగి ప్రారంభించాడు. ఫిట్‌నెస్‌లోకి పూర్తిగా వచ్చేందుకు మరికొంత సమయం అవసరమవుతుందన్న అభిప్రాయం ఉంది. ఈ నేపథ్యంలో అతని జపాన్ పర్యటనపై పలు ఊహాగానాలు చెలరేగుతున్నాయి. అతను ఆసియా కప్‌కు అందుబాటులో ఉంటాడా? లేక విశ్రాంతి తీసుకునే ఉద్దేశంతో ప్రయాణించాడా? అన్నది త్వరలో స్పష్టతకు వచ్చే అవకాశముంది. సెలెక్షన్ కమిటీ నిర్ణయం, సూర్యకుమార్ ఆరోగ్యంపై నివేదిక ఆధారంగా ఉండనుంది.

# హాకీ దిగ్గజం వేస్ పేస్ కన్నుమూత.. ఓ యుగం ముగిసిన వేళ



మనగళం : భారత హాకీ చరిత్రలో మరపురాని ముద్ర వేసిన దిగ్గజ ఆటగాడు, ప్రముఖ టెన్నిస్ స్టార్ లియాండర్ పేస్ తండ్రి వేస్ పేస్ (80) గురువారం ఉదయం కన్నుమూశారు. కోల్‌కతాలోని ఓ ఆసుపత్రిలో ఆగస్టు 12 నుంచి తీవ్ర అనారోగ్యంతో చికిత్స పొందుతున్న ఆయన, చివరకు తుదిశ్వాస విడిచారు. గత కొంతకాలంగా పార్కిన్సన్ వ్యాధితో బాధపడుతున్నట్లు సమాచారం. ఆయన మరణం భారత క్రీడా రంగంలో విషాద ఛాయలు అలుముకుంది. వేస్ పేస్ 1972 మ్యూనిచ్ ఒలింపిక్స్‌లో కాంస్య పతకం సాధించిన భారత హాకీ జట్టులో కీలక సభ్యుడిగా చిరస్థాయిగా నిలిచారు. ఆయన నైపుణ్యం, క్రీడా స్ఫూర్తి ఆ యుగంలో భారత హాకీకి గొప్ప గుర్తింపును తెచ్చాయి. ఒలింపిక్స్‌తో పాటు అనేక అంతర్జాతీయ టోర్నమెంట్‌లలో ఆయన పాల్గొని, దేశానికి కీర్తి తెచ్చారు. హాకీ పట్ల ఆయన చూపిన అంకితభావం యువ క్రీడాకారులకు స్ఫూర్తిదాయకంగా నిలిచింది. వేస్ పేస్ కుమారుడు లియాండర్ పేస్ టెన్నిస్ రంగంలో అంతర్జాతీయ స్థాయిలో భారత్‌కు గొప్ప పేరు తెచ్చిన సంగతి తెలిసిందే. తండ్రి నుంచి క్రీడా స్ఫూర్తిని వారసత్వంగా పొందిన లియాండర్, ఒలింపిక్స్‌లో టెన్నిస్‌లో కాంస్య పతకం సాధించి, గ్రాండ్‌స్లామ్ టైటిళ్లు గెలుచుకున్నారు. వేస్ పేస్ కుటుంబం క్రీడా రంగంలో రెండు తరాలుగా భారత్‌కు సేవలందించడం విశేషం. వేస్ పేస్ మరణం భారత హాకీ సమాజంలో శూన్యతను సృష్టించింది. ఆయన సహచర క్రీడాకారులు, శిష్యులు, అభిమానులు ఆయనను స్మరిస్తూ నివాళులర్పిస్తున్నారు. ఆయన క్రీడా స్ఫూర్తి, దేశభక్తి భావి తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని క్రీడా ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

# వీనస్ విలియమ్స్!45 ఏళ్ల వయసులోనూ

మనగళం : 'వీనస్ విలియమ్స్'.. ఈ పేరు సదరు టెన్నిస్ అభిమానికి తెలిసే ఉంటుంది. ఈ అమెరికా స్టార్ రాకెట్ వదిలేసి 16 నెలలు అయింది. యుఎస్ ఓపెన్ 2023లో చివరగా ఆడిన వీనస్.. గర్భాశయ కణితులకు శస్త్ర చికిత్స చేసుకున్నారు. దాంతో వీనస్ రిటైర్మెంట్ ఇస్తారని అందరూ అందుకున్నారు. కానీ 45 ఏళ్ల వయసులో ఫిట్‌నెస్ సంపాదించి మరలా రాకెట్ పట్టారు. యుఎస్ ఓపెన్ 2025 సింగిల్స్‌లో పోటీకి సిద్ధమయారు. ఈ వయసులో మరో ప్లేయర్ అయితే రిటైర్ అవ్వడం లేదా కోచ్‌గా మారతారు. కానీ వీనస్ మాత్రం రాకెట్ వదిలేయకుండా మరలా బరిలోకి దిగుతున్నారు. వీనస్ విలియమ్స్ ముందుగా రిలీ ఒపెల్కాతో కలిసి యుఎస్ ఓపెన్ 2025 మిక్స్‌డ్ డబుల్స్ టోర్నీలో ఆడే అవకాశాన్ని దక్కించుకున్నారు. తాజాగా సింగిల్స్ డ్రాలోనూ వైల్డ్‌కార్డ్ ఎంట్రీని సంపాదించారు. దాంతో రెనీ రిచర్డ్స్ తర్వాత సింగిల్స్‌లో ఆడబోతున్న పెద్ద వయస్కురాలిగా రికార్డులో నిలిచారు. రెనీ 1981లో 47 ఏళ్ల వయసులో ఆడారు. ఈ వయసులో మిక్స్‌డ్ డబుల్స్ అయితే ఫర్వాలేదు కానీ.. యువ క్రీడాకారిణులతో సింగిల్స్ ఆడడం పెను సవాలే అనే చెప్పాలి. వీనస్ తొలి గ్రాండ్‌స్లామ్ టైటిల్ సాధించేటప్పటికి ప్రస్తుతం సింగిల్స్ డ్రాలో ఉన్న చాలా మంది అమ్మాయిలు పుట్టకపోవడం విశేషం. ఏదేమైనా వీనస్ పట్టుదలకు సలాం కొట్టాల్సిందే. వీనస్ విలియమ్స్ సింగిల్స్, డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్ ట్రోఫీలు చాలానే సాధించారు. 2000, 2001 యుఎస్ ఓపెన్‌లో విజేతగా నిలిచారు. సోదరి సెరెనా విలియమ్స్‌తో కలిసి 14 డబుల్స్ టైటిళ్లు గెలిచారు. అలానే ఆమె ఖాతాలో రెండు మిక్స్‌డ్ డబుల్స్ ట్రోఫీలు కూడా ఉన్నాయి. 1997లో తొలి గ్రాండ్‌స్లామ్ ఆడిన వీనస్.. అయిదు ఒలింపిక్ పతకాలు గెలిచారు. సెరెనా విలియమ్స్ రాక ముందు హవా వీనస్‌దే. 2002-03 సీజన్లలో ఇద్దరు అక్కాచెల్లెళ్లు నువ్వానేనా అన్నట్లు తలపడ్డారు. వీనస్, సెరెనా వరుసగా నాలుగు గ్రాండ్‌స్లామ్ టోర్నీల్లో ఫైనల్ చేరారు. అయితే అన్నింటిని సెరెనానే గెలిచారు. 2017 తర్వాత వీనస్ తన మునుపటి ప్రదర్శన చేయలేకపోయారు. సెరెనా ఇప్పటికే రాకెట్ వదిలేసిన విషయం తెలిసిందే.



# ఓవల్ వేదికపై జయంతో ముగిసిన భారత- ఇంగ్లండ్ టెస్ట్ సిరీస్



మనగళం : భారత జాతీయ క్రికెట్ టీం ఇంగ్లండ్ పర్యటనను ఘన విజయంతో ముగించింది. ఐదు టెస్ట్‌ల సిరీస్‌లో అండర్సన్-సచిన్ ట్రోఫీ 2-2తో సమం అయ్యింది. సిరీస్ చివరి టెస్ట్ మ్యాచ్ ఓవల్ స్టేడియంలో నిర్వహించబడింది, ఇందులో టీమిండియా ఓ చిరస్మరణీయ విజయం సాధించింది. ఈ విజయం ద్వారా భారత క్రికెట్ అభిమానులు గర్వించేందుకు ప్రత్యేక కారణం ఏర్పడింది. ఆఖరి టెస్ట్ మ్యాచ్ చివరి రోజు వరకు ఉత్కంఠతో సాగింది. ఇంగ్లండ్ పట్ల టీమిండియా విజయానికి ప్రధాన కారణంగా హైదరాబాదులోని పేసర్ మహమ్మద్ సిరాజ్ సంచలన ప్రదర్శన నిలిచింది. అతని సార్వత్రిక బౌలింగ్ భయపెట్టే స్థాయిలో ఉండటంతో, ప్రత్యర్థి బ్యాట్స్‌మెన్ తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. సిరాజ్ విక్టరీలో కీలక పాత్ర పోషించిన దృఢమైన ప్రతిభా ప్రదర్శనతో టీమిండియా గెలుపు దిశగా అడుగులు వేయగలిగింది. ముఖ్యంగా, ఓవల్ టెస్ట్ విజయంలో ఆధ్యాత్మికత కూడా స్పష్టమైందని జాతీయ చానెల్ ఒక ప్రత్యేక విశ్లేషణలో పేర్కొంది. మ్యాచ్ సమయంలో పాండవులు, ధర్మరాజులు వంటి ఆధ్యాత్మిక పాఠాలు గుర్తు వచ్చిన సందర్భాలు, జట్టు ధైర్యాన్ని పెంచినట్లుగా విశ్లేషించారు. ఈ ఆధ్యాత్మిక ఒత్తిడి మరియు కట్టుబాటు టీమిండియా విజయానికి మౌలిక కారణాలు అని భావించారు. ఇందులో భాగంగా, ఈ సిరీస్ భారత క్రికెట్ చరిత్రలో ఒక ప్రత్యేక ఘట్టంగా నిలిచింది. అత్యుత్తమ ఆటగాళ్ల ప్రతిభ, ఆధ్యాత్మిక దృఢత్వం, నైపుణ్యాల సమన్వయం వల్ల భారత జట్టు మానసికంగా బలపడింది. ఇలాంటి విజయాలు మాత్రమే క్రికెట్ సిరీస్‌ను మరింత రసవత్తరంగా మార్చుతాయని నమ్మకం వ్యక్తమవుతోంది.

# టీ20 జట్టులో నిలిచేదెవరు?

మనగళం : ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) సీజన్ తర్వాత పొట్టి ఫార్మాట్ వెనక్కి వెళ్లగా... భారత జట్టు ఇంగ్లాండ్ పర్యటనలో ఐదు టెస్టులు ఆడేసింది. సుదీర్ఘ సిరీస్ అనంతరం భారత క్రికెటర్లు విలువైన విశ్రాంతి అనంతరం మరో మెగా టోర్నమెంట్‌కు పయనం కానున్నారు. సెప్టెంబర్ 9 నుంచి ఆసియా కప్ ఆరంభం కానుండగా.. భారత జట్టు డిఫెండింగ్ చాంపియన్‌గా బరిలోకి దిగుతోంది. భద్రతా కారణాలతో బంగ్లాదేశ్ పర్యటన వాయిదా పడగా.. ఇప్పుడు భారత క్రికెట్ ఫోకస్ పూర్తిగా ఆసియాకప్‌పైనే నెలకొంది. ప్రతిష్టాత్మక కాంటినెంటల్ టోర్నమెంట్‌లో పొరుగు దేశాలు భారత్, పాకిస్తాన్‌లు ఒకే గ్రూప్‌లో ఉన్నాయి. ఫైనల్స్‌కు ముందే భారత్, పాకిస్తాన్‌లు రెండు సార్లు కచ్చితంగా తలపడే విధంగా టోర్నమెంట్ ఫార్మాట్ ఉంది. సూపర్-4 దశలో దాయాదులు ఉత్తమ ప్రదర్శన చేయగలిగితే.. ఫైనల్లోనూ ఢకొట్టేందుకు అవకాశాలు మెండుగా ఉన్నాయి. భారత్, పాకిస్తాన్ ముఖాముఖి ఢ ఉండటంతో ఇరు దేశాల క్రికెట్ అభిమానులు ఆసియా కప్ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. భారత క్రికెట్ ఆధునిక దిగ్గజాలు విరాట్ కోహ్లి, రోహిత్ శర్మలు పొట్టి ఫార్మాట్‌కు వీడ్కోలు పలుకటంతో జట్టు కూర్పుపై సర్వత్రా చర్చ నడుస్తోంది. అజిత్ అగార్కర్ సారథ్యంలోని సీనియర్ సెలక్షన్ కమిటీ ఈ వారంలో ముంబయిలోని బీసీసీఐ ప్రధాన కార్యాలయంలో సమావేశం కానుంది. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, చీఫ్ కోచ్ గౌతం గంభీర్‌లు సైతం ఈ సెలక్షన్ కమిటీ సమావేశానికి హాజరు కానున్నట్టు సమాచారం.




# పెళ్లిపీటలు ఎక్కనున్న అర్జున్ టెండూల్కర్



మనగళం : లెజెండరీ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ కుమారుడు అర్జున్ టెండూల్కర్ వివాహ బంధంలోకి అడుగుపెట్టేందుకు సిద్ధమయ్యాడు. అర్జున్ బుధవారం (ఆగస్టు 13) ముంబైకు చెందిన బడా వ్యాపారవేత్త రవి ఘాయ్ మనవరాలు సానియా చందోక్‌తో నిశ్చితార్థం చేసుకున్నాడు. ఈ వేడుకకు ఇరు కుటుంబ సభ్యులు హాజరయ్యారు. అర్జున్, సానియా ఒక ప్రైవేట్ వేడుకలో నిశ్చితార్థం చేసుకున్నారు. రెండు కుటుంబాల సన్నిహితులు, స్నేహితుల సమక్షంలో అర్జున్, సానియా చందోక్ ఉంగరాలు మార్చుకున్నారు. అయితే ఈ వేడుక గురించి టెండూల్కర్ కుటుంబం మాత్రం ఇప్పటివరకు సోషల్ మీడియాలో అధికారిక ప్రకటన విడుదల చేయలేదు. సానియా ఘాయ్ కుటుంబానికి చెందిన యువతి. ఈమె ఎక్కువగా లో ప్రొఫైల్ మేంటేన్ చేసేందుకు ఇష్టపడుతుండడంతో చాలా మందికి ఆమె గురించి తెలిదు. ఈమె ముంబైలోని అత్యంత ప్రముఖ వ్యాపార కుటుంబం అయిన ఘాయ్ ఫ్యామిలీ నుంచి వచ్చింది. ఘాయ్ కుటుంబం ముంబైలో చాలా పేరున్న వ్యాపార కుటుంబం. వీరికి ఇంటర్ కాంటినెంటల్ మెరైన్ డ్రైవ్ హెూటల్ తో పాటూ బ్రూక్లిన్ క్రీమరీ ఐస్ క్రీమ్(తక్కువ కేలరీల ఐస్ క్రీం బ్రాండ్) వ్యాపారం కూడా ఉంది. గాడ్ ఆఫ్ క్రికెట్ సచిన్ టెండూల్కర్ కుమారుడు అర్జున్ టెండుల్కర్ అర్జున్ టెండూల్కర్ ఇప్పటివరకు 17 ఫస్ట్ క్లాస్, 18 లిస్ట్-ఎ మరియు 24 టి20 మ్యాచ్‌లు ఆడాడు. ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లలో, అర్జున్ 33.51 సగటుతో 37 వికెట్లు పడగొట్టాడు. అతను 23.13 సగటుతో 532 పరుగులు చేశాడు. లిస్ట్-ఎ క్రికెట్‌లో, అర్జున్ 25 వికెట్లు (సగటున 31.2) మరియు 102 పరుగులు (సగటున 17) సాధించాడు.

Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310